



# డయల్ యువర్ సైబర్ నేస్తంను సద్వినియోగం చేసుకోండి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 17, ఫిబ్రవరి 2025 16 పేజీలు

# ఘల్లుమన్న.. గొల్లగట్టు

## పెద్దగట్టుకు పోటెత్తిన భక్తులు




2లో..


- ఆలయానికి చేరిన దేవరపెట్టె
- గంపల ప్రదక్షణతో జాతర ప్రారంభం
- భారీ బందోబస్తు ఏర్పాటు
- జాతీయ రహదారిపై వాహనాల మళ్లింపు
- ప్రత్యేక బస్సులు నడిపిన ఆర్టీసీ
- భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ
- నేడు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటించిన కలెక్టర్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) : రాష్ట్రంలోనే అతిపెద్ద రెండవ జాతర అయిన శ్రీ లింగమంతుల స్వామి జాతర సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్పల్లిలో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. పెద్దగట్టు జాతరకు భక్తులు పోటెత్తారు . రోజుకు ఒక కార్యక్రమం చొప్పున ఐదు రోజులు నిర్వహిస్తారు. మొదటిరోజు గంపల ప్రదక్షిణతో కార్యక్రమం ప్రారంభమైంది. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఆదివారం రాత్రి గంపలతో ప్రదక్షిణ చేశారు. జాతర ప్రారంభంలో ప్రధానమైన ఘట్టం గంపల ప్రదక్షణ. కేసారం నుండి చౌడమ్మ తల్లి ఉన్న దేవరపెట్టెను రెడ్డి గొల్ల కులస్తులు కాలినడకన బయలుదేరి దురాజుపల్లిలో ఉన్న పెద్దగట్టుకు చేరుకున్నారు. గజ్జల లాగులు ధరించి చప్పట్లు కొడుతూ కత్తుల విన్యాసాలు చేస్తూ ఓలింగ ఓలింగా నామస్మరణతో గంపలతో ఆలయం చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేశారు. అంతేకాకుండా రెండు బోనాలు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కన్నుల విందుగా తిలకించారు.

# రెవెన్యూ వ్యవస్థ.. అస్తవ్యస్తం

- -గాడితప్పిన పాలన
- -పరిష్కరాన్ని నోచుకోని ధరణి సమస్యలు
- -అన్నదాతలకు తప్పని సమస్యల తిప్పలు

భువనగిరి ప్రభాతవార్త: భూ సమస్యల ను పరిష్కరించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 6 ఏళ్ళ క్రితము ధరణి పోర్టల్‌కు శ్రీకారం చుట్టింది. అయితే సమస్యల పరి ష్కారం కోసం తీసుకొచ్చిన పోర్టల్ రైతు లకు కొత్త చిక్కులు తెచ్చి పెట్టింది. గ్రామా ల్లోని అన్ని రకాల భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేసే క్రమంలో అనేక తప్పులు దొర్లయ్యి. పట్ట భూములు ప్రభుత్వ భూములుగా, ఉండల్సిన భూమి కన్నా అధిక విస్తీర్ణం నమోదు చేయడం, సర్వే నెంబర్లకు సంబంధం లేని వ్యక్తుల పేర్లు నమోదు చేయడంతో వాస్తవ రైతులు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు అన్ని ఇన్ని కావు. వాస్తవంగా సార్కరూ విఆర్ఓ, విఆర్ఏ వ్యవస్థలను రద్దు చేయడంతో గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ గడి తప్పింది.

భూ సమస్యలను పరిష్కారానికి ధరణి పోర్టల్‌లో అనేక మాడుల్స్ తీసుకొచ్చిన సమస్యలు మాత్రం తీరడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏ గ్రామాన్ని సందర్శించిన భూ సమస్యలు పరిష్కారాన్ని నోచుకోని రైతుల ఆవేదనలే జిల్లా స్థాయి అధికారులకు ఎదురువుతున్న సంఘటనలు ఉన్నాయి. ఇది ఇలా ఉండగా సాగు





2లో..




# మత సామరస్యానికి ప్రతీక అజరత్ అబ్బాస్ దర్గా

చింతపల్లి, ప్రభాతవార్త:

- ఉత్సవాలకు ముస్తాబవుతున్న దర్గా..
- ఈ నెల 21 నుండి 23 వరకు 56వ ఉర్సు ఉత్సవాలు
- ఉర్సు,మక్కా మహేశ్వరస్వామి కళ్యాణం ఒకేసారి నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత
- హాజరుకానున్న పలువురు ప్రముఖులు




8వ పేజీలో..

# ఘల్లుమన్న గొల్లగట్టు

(మొదటి పేజీ తరువాయి..)

భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. ఆదివారం ఉదయం నుండే భక్తులు పెద్దగట్టుకు చేరుకోవడం ప్రారంభించారు. ఆర్టీసీ అధికారులు వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు వేశారు. భక్తుల సౌకర్యం నిమిత్తం పెద్దగట్టు ఆలయ పరిసరాల్లో అధికారులు తగిన ఏర్పాటు చేశారు. గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు. జాతీయ రహదారి 65 పై వాహనాలను మళ్ళించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెంలో బైకాన్ ఇళ్లలో దేవరపెట్టె జాతర చివరి రోజున తీసుకెళ్లి భద్రపరుస్తారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతర సందర్భంగా తిరిగి దేవరపెట్టెను చీకటాయపాలెం నుంచి కేసారం తీసుకొస్తారు. కేసారం నుండి జాతర ప్రారంభం రోజున ఊరేగింపుగా పెద్దగట్టుకు తీసుకురావడంతో జాతర ప్రారంభమవుతుంది. అదేవిధంగా శ్రీ లింగమంతుల స్వామి తోపాటు 33 మంది దేవతల గణం ఉంటుంది. లింగమంతుల స్వామి శాకాహారి. ఆయనకు శాకాహారాన్ని నైవేద్యంగా సమర్పించారు. మిగిలిన దేవతలకు జంతువులను బలిచ్చి మొక్కులను తీర్చుకున్నారు. ఆలయంలో సంప్రోక్షణ చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. ముఖ్యంగా పారిశుధ్య చర్యలు పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. కాగా పెద్దగట్టుకు 200 సంవత్సరాల చరిత్ర ఉన్నట్లు చెబుతుంటారు. సమ్మక్క సారలక్క తో పాటు గొల్ల గట్టు లింగన్న పురాణాలు సృష్టించిన దేవతలు కాకుండా భూమిపై పుట్టి పెరిగి ఆరాధ్యులుగా నిలిచిన చారిత్రక మానవ మాత్యులు. తెలంగాణలో దైవంగా కొలవబడుతున్న బీరప్ప మల్లన్న వీరన్న గొల్లగట్టు లింగన్నలు పశుకాపరులుగా జీవించిన చారిత్రక వీరులు. లింగమంతుల స్వామిని యాదవ్లే కాకుండా అన్ని శ్రామిక ఉత్పత్తి కులాలు తమ ఇంటి దైవంగా కొల్చుకుంటారు. ఇక్కడి స్థల చరిత్ర ప్రకారం లింగన్న మానవాతీత శక్తులు కలిగిన పశు కాపరిగా ఉంటూ ప్రకృతి వైపరీత్యాల నుండి క్రూర మృగాల దాడుల నుండి పశువులను కాపాడే వాడని చెప్పుంటారు. స్థానిక పశుకాపరులు ఉండ్రుగొండ సమీపంలో ఉన్న పెద్దగట్టు మీద పశువులను మేపేవారు. ఈ నేపథ్యంలో పశువుల పై దాడికి వచ్చిన క్రూర మృగాలనుఎదుర్కొంటూ వెళ్లిన లింగన్న మాయమై అక్కడే దైవంగా వెలిశాడని యాదవుల నమ్మకం. ఆ విధంగా మాయమైన లింగన్నను స్థానిక పశుకాపరులు కోలింగ అంటూ పెద్ద గట్టు ఎక్కి జాతరను ప్రారంభించారు. ఉండ్రుగొండ పెద్దగట్టు ప్రాంతం పెద్ద కోట దుర్గం. దట్టమైన అడవులతో నిండి ఉండటంతో జాతర సమయంలో ఒక గర్భిణీకి జరిగిన ప్రమాదం కారణంగా ప్రస్తుతము దురాజ్పల్లి సమీపంలో ఉన్న పాల శర్లయ్య గుట్టమీదికి జాతర మారినట్లు చెబుతుంటారు. దురాజ్పల్లి గ్రామానికి సమీపాన ఉన్న కేసారం గ్రామ యాదవులు అక్కడ హక్కుదారులుగా ఉండి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతర జరిపిస్తుంటారు. ఒకరోజు ముందుగానే సూర్యాపేటలోని హక్కుదారులైన యాదవ వంశస్థులు మకర తోరణాన్ని గొల్ల గట్టుకు చేర్చారు. కాసింపేట యాదవులు పసిడి కుండను జాతరకు ముందే చర్చి లింగమంతుల స్వామి ఆలయం పై చివరి రోజు వరకు ఉంచుతారు. ఐదు రోజులపాటు జరిగే జాతరలో లింగమంతుల స్వామి తో పాటు మాణిక్యమ్మ చౌడమ్మ ఎలమంచిలి గంగమ్మ యాదవ రాజ్యం చివరి పాలకురాలైన ఆగుమంచిలి పూజలు అందుకుంటారు. జాతరలో భాగంగా రెండవ రోజైన సోమవారము చౌడమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు. గొర్రెను అమ్మవారికి బలిస్తారు. మూడవ రోజైన మంగళవారం స్వామివారి కల్యాణోత్సవంలో చంద్ర పట్నం వేస్తారు. మెంత బోయిన వారు తీసుకువచ్చిన పూజా సామాగ్రి తెల్లపిండి పచ్చపెండి పసుపు కుంకుమలతో చంద్రపట్నం వేస్తారు. యాదవ్ వంశీయులు స్వామివారి కల్యాణం జరిపిస్తారు. దీంతో చంద్ర పట్నం స్వామి వారి కళ్యాణం తంతు ముగుస్తుంది. నాలుగవ రోజు కేసారం నుంచి పాలు తీసుకువచ్చి రెండు కొత్త బోనం కు ఐదలలోపొంగిస్తారు. అనంతరం గొర్రెను బలిస్తారు. ఐదవ రోజైన గురువారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరిస్తారు. జాతర తంతు పూర్తయిన తర్వాత భక్తులు చివరగా మొక్కులు చెల్లించి ఇంటికి బయలుదేరుతారు. దీంతో జాతర ముగుస్తుంది. ఆదివారం జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రాంబాబు అదనపు ఎస్పీ నాగేశ్వరరావు పరిశీలించారు. ఎక్కువమంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అంతా సమన్వయంతో పనిచేయాలని భక్తులందరూ దైవ దర్శనం చేసుకునేలా చూడాలన్నారు. జాతరను విజయవంతం చేయాలన్నారు. భక్తులకు తాగునీరు నిరంతరం సరఫరా చేయాలని దుమ్ము లేవకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్లతో నీరు చల్లాలని పారిశుద్ధ్య కార్మికులు పరిశుభ్రత పాటించేందుకు చర్యలు తీసుకోవాలని రాంబాబు ఆదేశించారు. భక్తులు ఎవరైనా తప్పిపోతే కంట్రోల్ వద్దకు చేరుకొని తెలియజేయాలి అన్నారు. జాతరలో చిన్న పిల్లలతో పనిచేయిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గుర్తించాలని కార్మిక శాఖ అధికారులను అదనపు కలెక్టర్ రాంబాబు ఆదేశించారు. మొదటిరోజు భక్తులు చేసుకున్నారు. ఉదయం నుండి ఆలయానికి చేరుకుని పరిసర ప్రాంతాలను సందర్శించి ఆనందోత్సవాలతో జాతరలో పాల్గొన్నారు. పూజల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. జాతర వద్ద భద్రత ఏర్పాట్లను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా పెద్దగట్టు జాతర సందర్భంగా సోమవారము ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు స్థానిక సెలవును ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రెవెన్యూ అస్థవ్యస్తం వ్యస్తం

(మొదటి పేజీ తరువాయి..)

నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా రైతుల నుంచి సేకరించిన భూములను తొలగించాల్సిన అధికారులు పరిహారం పొందిన భూములకు రెట్టింపు భూములను ఆన్లైన్ ధరణి రికార్డుల నుండి తొలగిస్తున్నారు. ఈ సమస్యలను పరిష్కారించాలని జిల్లా పరిధిలోని గుండాల, ఆత్మకూరు, బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట తదితర మండలలోని రైతులు ధరణి పోర్టల్లో వేలాది రూపాయాలు చెల్లించి, మీ సేవ కేంద్రల ద్వారా దరఖాస్తులు చేసుకుంటున్న సమస్యలు పరిష్కరనికి నోచుకోకుండానే తిరస్కరానికి గురవుతున్నాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. కొన్ని మండలాల్లో పట్టా భూములు పొరపాటుగా ప్రభుత్వ భూముల జాబితాలో నమోదు కావడంతో వాటిని సరి చేయాలని, దరఖాస్తులు చేసుకుంటూ ఏళ్ళ తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కనకరించే నదూడే కరువయ్యాడు.

వాస్తవంగా క్షేత్రస్థాయిలో భూ సమస్యలకు చెక్ పెట్టాలనే గృహత్కర లక్ష్యంతో గత ప్రభుత్వం నవంబర్ 2, 2020న ధరణి పోర్టల్ను తెరాపైకి తేచ్చింది. ఆసాయం ఎంతో మంచిది అయినప్పటికి అధికారుల అలసత్వంతో ఒక సర్వే నెంబర్లో ఉండాల్సిన భూమి కన్నా సెంట్ భూమి అధనంగా పొరపాటున నమోదు అయితే ఆ సర్వే నెంబరులోని రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు వేలాది రూపాయలు చెల్లించి ధరణి పోర్టల్ ద్వారా ఎన్నిసార్లు ఆర్జీలు పెట్టుకున్న సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండానే తిరస్కరణకు గురవుతున్నాయని జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ముందు తమ గోడును వెళ్లబోసుకుంటున్న సంఘటనలు సైతం లేకపోలేదు.

గత 3 ఏళ్ళ నుంచి తమ భూ సమస్యలు పరిష్కరించాలని మీ సేవ కేంద్రాల ద్వారా ఆర్జీలు పెట్టుకున్న, క్షేత్రస్థాయిలోని అధికారులు విచారణల పేరిట కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పించుకుంటునరే తప్ప సమస్యలకు పరిష్కరం మార్గం లభించడం లేదని రైతులు వాపోతున్నారు.

తహసిల్దార్ కార్యాలయం నుంచి రెవెన్యూ డివిజనల్ కేంద్రాలకు ధరణి పోర్టల్ ద్వారా దరఖాస్తులు వెళ్లుతున్నాయే తప్ప సమస్యలు మాత్రం తీరడం లేదని రైతు కుటుంబాల నుంచి సర్వత్ర విమర్శలు వెళ్లువెత్తుతున్నాయి.

కాగా భూ సమస్యల పరిష్కారం కోసం చేసుకున్న దరఖాస్తులను పరిష్కరించకపోతే తమ కుటుంబాల అవసరాల నిమిత్తం భూములను అమ్ముకోలేని దుస్థితితో పాటు కనీసం బ్యాంకులలో పట్టదారు పాసు పుస్తకాలు పెట్టి పంట రుణాలను పొందలేని దౌరభాగ్య పరిస్థితులు జిల్లాలోని కొన్ని మండలాలలో నెలకొన్నాయి.

ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి భూ సేకరణలో పరిహారం పొందిన భూముల వివరాలను మాత్రమే తొలగించి మిగిలిన భూముల వివరాలను సరిచేయడంతో పాటు సర్వే నెంబరులో మిస్ అయిన భూములను తక్షణమే సవరించి సమస్యల పరిష్కారానికి ఏ మేరకు చొరవ తీసుకుంటరో వేచి చూడాల్సిందే.

# సహజ యోగ ధ్యానంతో ప్రశాంతత

## -సహజయోగ తెలంగాణ ట్రస్టు రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీకృష్ణ




బూర్గంపహాడ్ ,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: సహజ యోగ ధ్యానంతో ప్రశాంతత సాధ్యమవుతుందని సహజ యోగ తెలంగాణ ట్రస్టు రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీకృష్ణ అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ సహజ యోగ ధ్యానం ప్రతి మనిషిలో ఉన్న కుండలిని, మనల్ని సృష్టించిన దైవశక్తితో అనుసంధానం చేసే పరిపూర్ణ ధ్యానప్రక్రియ అని దీనిద్వారా ప్రతిఒక్కరూ ఆత్మసాక్షాత్కారం పొందుతారన్నారు. ఈ సహజ యోగంబించుకోవడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండటం సాధ్యమవుతుందన్నారు కులాలు, మతాలకు అతీతంగా ఈ సహజ యోగ అలవాటు చేసుకోవచ్చన్నారు. అన్నికాలాల్లో పిల్లల నుంచి ముసలివారి వరకు ఈ యోగా చేసుకుంటే ఎంతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అంతేకాకుండా రైతులు, కూలీలు, యువకులకు సైతం ఈ సహజయోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిరోజూ ఈ సహజ యోగను ప్రాక్టీస్ చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు రాష్ట్రంలో ప్రతి జిల్లాలో 30 నుంచి 40 గ్రామాల్లో సహజ యోగాపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు ఇప్పటివరకు రాష్ట్రంలో 500 గ్రామాల్లో చైతన్యరథంతో అవగాహన కల్పించామన్నారు. ఏ మతానికి, ఏ పార్టీకి తాము సంబంధంకాదని, సహజ యోగాను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే తమ ధ్యేయమన్నారు. బూర్గంపహాడ్ మండలంలోని సారపాక, మోరంపల్లిబంజర్, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్ తదితర గ్రామాల్లో సహజ యోగాపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సహజ యోగ తెలంగాణ ట్రస్ట్ రాష్ట్ర కమిటీ సభ్యులు సుప్రజ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ కో ఆర్డినేటర్ అశ్విన్, కమిటీ సభ్యులు అమర్ సింగ్, రాజు, నవీన్ పాల్గొన్నారు.




# డయల్ యువర్ సైబర్ నేస్తంను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16

ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సైబర్ క్రైమ్ సంబంధించిన సమస్యల సందేహాలు తెలుసుకొనుటకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉదయం 11.00 గంటల నుంచి 2.00 గంటల వరకు నిర్వహించబడుతుందని ఈ యొక్క అవకాశాన్ని సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన బాధితులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితుల సమస్యల పరిష్కార మార్గాలు తెలుసుకొనుటకు ఫోన్ నంబర్ 8712658079 కి చేయగలరు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ పంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

*పెద్దవూర ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

పెద్దవూర మండల కేంద్రంలో గిరిజన మోర్చా సీనియర్ నాయకులు పాల్తి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్గురు శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్.. 286వ జయంతి భోగ్ బండారోపూజా కార్యక్రమానికి పెద్దవూర గిరిజన మోర్చా ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు మిట్టపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ గారు మార్గదర్శకంలో ప్రతి ఒక్క గిరిజనలు భక్తి భావం ప్రేమ ఆధ్యాత్మ తో నడవాలని మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కంభంపాటి కృష్ణా ,నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు పాల్తి శంకర్ నాయక్, పెద్దవూర మండల మహిళా మోర్చా బిజెపి సీనియర్ నాయకురాలు చేన్నం గంగా, పెద్దవూర మండల జనరల్ సెక్రెటరీ పల్లబోయిన ఆంజనేయులు, పెద్దవూర మండల జనరల్ సెక్రెటరీ చిట్టిమల్ల సరేష్ , పెద్దవూర మండల నాయకులు బెజవాడ



పెద్దయ్య, అనిల్ ,,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు దేగవత్ జగన్ నాయక్, బాసోని బాయ్ తండ బుత్ అధ్యక్షులు రమావత్ శ్రీరాములు నాయక్, కుంకుడు చెట్టు బూత్ అధ్యక్షులు రమావత్ నెహ్రూ నాయక్, గణేష్ నాయక్, నీ మా నాయక్ తండ భూత్ అధ్యక్షులు రమావత్ ప్రసాద్ నాయక్, పొట్టి వానీ తండ భూత్ అధ్యక్షులు రామావత్ హనుమ నాయక్, చలకుర్తి బూత్ అధ్యక్షులు ఇషాం సైదులు, శ్రీను ,నాయకులు, తెప్పల మడుగు బూత్ అధ్యక్షుడు ఇట ప్రభాకర్, జయరాం తండ బూత్ అధ్యక్షులు శ్రీను గారు,బిస్మ చారి, పార్టీ కార్యకర్తలు అశోక్ శ్రీధర్, పాల్గొన్నారు

# 22న భక్తాంజనేయ స్వామి విగ్రహప్రతిష్ట

*హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 16*



హాలియాలోని స్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈనెల 19 నుండి 23 వరకు ఐదు రోజులపాటు ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించనున్నారు. 19న విఘ్నేశ్వర పూజ, హనుమత్ మంత్రం 20న జలాధివాసం 21న పంచగవ్యాధివాసం, దాన్యాధివాసం 22న ఉదయం 6:45 నిమిషాలకు చందనాధివాసం రాత్రి 8. 29 గంటలకు కన్యా లగ్న సుముహూర్త సమయాన భక్తాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట 23న ఉదయం 10.22 గంటలకు స్వామివారి నిజరూప దర్శనం, మహా పూర్ణా హుతి, మహా కుంభాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీటితో పాటు పలు సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు కాకునూరి నారాయణ గౌడ్ పారిశ్రామికవేత్త చిట్టిపోలు యాదగిరి, చెన్ను వెంకటనారాయణ రెడ్డి ,గౌని రాజా రమేష్ యాదవ్, వర్కా ల సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ, సముద్రాల దామోదర్, వీరమల్ల కృష్ణయ్య, శ్రీనివాస్,నులకవెంకట్ రెడ్డిపలువురు ఆంజనేయస్వామి భక్తులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన జిల్లా అటవీ శాఖ అధికారి

*నాగార్జునసాగర్ , ప్రభాతవార్త ఫిబ్రవరి ,16:*



నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆదివారము నల్లగొండ జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం, ధ్యానవనం ,జాతకవనం ,స్థూప వనాలను సంద ర్శించారు. బుద్ధ వనములోని మహాస్థూపం ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. విధి నిర్వహణలో ఎల్లప్పుడూ బిజీగా ఉండే వారికి బుద్ధవనం సంద ర్శన, ధ్యాన మందిరంలోని వాతావరణం మానసిక ప్రశాంతతను ఇస్తుందన్నారు. నల్గొండకు చెందిన మిత్రబృందంతో, యూత్ అసోసియేషన్ లతో కలిసి బుద్ధ వనం సందర్శించామన్నారు. వీరితోపాటు స్థానిక అటవీశాఖ అధికారులు రమేష్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# గవర్నర్ నుండి అవార్డులు అందుకున్న కృష్ణవేణి విద్యార్థులు

**హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 16** జనవరి 3న స్మార్ట్ జీనియస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ ,వేద గణిత గ్లోబల్ లెవల్ పోటీ పరీక్షలో స్థానిక కృష్ణవేణి పాఠశాల నుండి 28 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచి అవార్డుకు ఎంపికయ్యారు. కాగా ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో రాష్ట్ర గవర్నర్ జిష్ను దేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన విద్యార్థు లను పాఠశాల డైరెక్టర్ శ్రీ నిమ్మల లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.



# జేఈఈ మెయిన్స్ లో 92.37 మార్కులు సాధించిన గురుకుల విద్యార్థి అజయ్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి16*



నాగార్జునసాగర్ బీసీ గురుకులం లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎం.అజయ్ ఇటీవల నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షలలో 92.37 మార్కులను సాధించాడని గురుకుల ప్రిన్సిపాల్ రాజ శేఖర్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజ శేఖర్, ఏటిపి గాయత్రి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, శ్రీరాములు, కృష్ణ ,కల్పన, జ్యోతి తదితర ఉపన్యాసకులు అజయ్ ని జేఈఈ మెయిన్స్92.37 పర్సెంట్ తో విజయం సాధించినందుకు అభినందించారు. అనంతరం అజ య్ మాట్లాడుతూ ప్రిన్సిపల్, ఉపన్యాసకుల, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గురుకుల సెక్రటరీ సైదులు సార్ ని ఆదర్శంగా తీసుకొని చదువుతున్నానని అన్నాడు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన కట్ల నర్సిరెడ్డి, అదే గ్రామానికి చెందిన హైమత్ అలి గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పరామర్శించి వారికి అండగా నిలబడి, 15వేల రూపాయలు రూపాయల ఆర్థిక సహా యాన్ని కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవరెడ్డి, జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, మాజీ ఉపసర్పంచ్ బేతి దేవేందర్ రెడ్డి, పాలెం యాదగిరి, తిప్పారపు రాజబాబు, దీకొండ భరత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# మునగాల లో బాలుడు అదృశ్యం

*మునగాల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



కష్టపడి చదువుకొని పరీక్షల్లో పాస్ కావాలని తల్లిదండ్రులు మంద లించడంతో మనస్థాపానికి గురైన బాలుడు అదృశ్యమైన సంఘటన మండల పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది . వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామానికి చెందిన కొమ్ము సామెల్ సావిత్రి దంపతుల కుమారుడు కొమ్ము .లౌకిక్ మండలం లోని ఓ ప్రైవేట్ స్కూల్లో పదవ తరగతి చదువు తున్నాడు. శనివారం రాత్రి చదువు సంబంధమై తల్లిదండ్రులు మందలించడంతో తనకు చదువు పట్ల ఆసక్తి లేదని చెప్పి శనివారం రాత్రి ఇంటి నుండి వెళ్లిపోయాడు. ఇట్టి విషయమై బాలుడి తల్లిదండ్రులు ఆది వారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి సిఐ రామకృష్ణారెడ్డి

**మునగాల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సైబర్ నేరాలకు గురై బాధితులు స్టేషన్ వద్దకు వస్తున్నారని ముందస్తుగా అవగాహనతో మెలగాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు ఫోన్లను ఇవ్వవద్దన్నారు. ఇంటర్నెట్ సదుపాయం సౌకర్యంతో పాటు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. సైబర్గ గురైనట్లయితే 1903 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

# వాహనాల దారి మళ్ళింపు

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 16** ఈ నెల 16నుండి 20 వరకు దురాజ్ పల్లి, పెద్ద గట్టు జాతర జరుగుతున్న నేపథ్యంలో విజయవాడ వైపు వెళ్ళు వాహనాలను నార్కట్ పల్లి నుండి దారి మళ్ళించినట్లు స్థానిక ఎస్సై డి.క్రాంతి కుమార్ తెలిపారు. విజయవాడ వెళ్ళవలసిన వాహన దారులు నల్లగొండ, మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ,మీదుగా విజయవాడకు వెళ్లవలసి ఉంటుందని ఆయన తెలిపారు.జాతరకు వెళ్ళే వాహనాలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా పోలిస్ సిబ్బందిని నియమించినట్లు ఆయన తెలిపారు.

# జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మునగాల,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** తెలంగాణ ఉద్యమ కెరటం, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తోగరు. రమేష్ రమేష్ కోరారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అర్వపల్లి రాజా కాంప్లెక్స్ లో నేడు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు .ఇట్టి కార్యక్రమానికి మండలంలోని పార్టీ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ప్రజా ప్రతినిధులు గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మేడారంలో గల్లంతైన చంటి పాప

**తాడ్వాయి ప్రభాతవార్త(16ఫిబ్రవరి)** మేడారంలో చంటిపాప గల్లంతైన దుర్ఘటన ఆదివారం చోటుచేసుకుంది. భక్తులకథనం ప్రకారం నర్సంపేటకు చెందిన కొందరు భక్తులు ఆదివారం మేడారం జాతరకు వచ్చారు. దేవతల దర్సనం అనంతరం షాపులవద్ద బోమ్మలు, బంగారం, తదితర సామాగ్రిని కొంటున్నారు. ఇంతలొ పెద్దల వెంబటిగల చిన్నపాప వాల్లను వదిలి రోడ్డు వెంబటి నడుసుకుంటూ పోతుంది ఈపాపను కనిపెట్టిన మరొకమహిళ ఆపాపను చేరదీసి విషయాన్ని చేప్పి ప,లీసులకు అప్పగించారు. సామాగ్రి కొన్న అనంతరం పక్కచూస్తె పాప లేక పోయెసరికి ,పెద్దలు ఏడుస్తూ, కేకలువేస్తు రోడ్లన్నీవెతక సాగెను, పోలీసులకు ఈవిషయాన్నీ తెలిపెను వాల్లదగ్గరున్న పాప యఫియాను చూపించేను మాపాపనె అనితండ్రిరాజు పోలీసులు బారీగా మోహరించారు. భద్రతాచర్యలను చేపట్టారు. ఈక్రమం లోనె ఈసంఘటన చోటుచేసుకుంది. జాతరముగిసింది. అయినప్పుటికి భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు.

# సంతలో రైతులకు సౌకర్యాల కల్పనకు కృషి

కోదాడ,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: కోదాడ వ్యవసాయ మార్కెట్ లో రైతులకు కావలసిన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను పరిశీలించి రైతులతో మాట్లాడారు వ్యాపారస్తులు,రైతులు శనివారం, ఆదివారా లలో పశువుల సంతలో జరిగే పశువుల క్రయవిక్రయాలు స్వేచ్ఛగా నిర్భయం గా వ్యాపారం చేసుకోవచ్చన్నారు.మార్కెట్ యార్డ్ లో తాగునీరు తోపాటు పశువులకు వ్యాపారస్తులకు రైతులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సమస్యలను వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. రైతులు వ్యాపారులు దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. వ్యాపారస్తులు రైతులు నేరుగా ప్రశాంతంగా సంతలో వ్యాపారాలు చేసుకోవాలని కోరారు.రైతులు సంతకు వచ్చి పశువులను కొనుక్కొని వెళ్లే సమయంలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు గేటు వద్ద పోలీస్ పిసి వసూలు చేస్తున్నారని రైతులు చైర్ పర్సన్ కు విన్నవించుకున్నారు.అంతేకాకుండా



ఆంధ్ర ఇతర గ్రామాల నుండి పశువులను వాహనాలలో సంతకు తీసుకొచ్చే సమయంలో పోలీసులు ఆపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు చైర్ పర్సన్ వద్ద వాపోయారు.ఈ సమస్యలపై ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ పోలంపల్లి వెంకటేశ్వర్లు,సెక్రటరీ రాహుల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.




## రెండవ విడత కుల గణన ప్రారంభం

నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: రెండో విడత కుల గణన ఆదివారం ప్రారంభమైంది. ఈనెల 28 వరకు కులగనన జరుగుతుంది. గతంలో నిర్వహించిన సర్వేలో కుటుంబ వివరాలను నమోదు చేయనివారు ప్రస్తుతము నిర్వహిస్తున్న సర్వేలో నమోదు చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. జిల్లాలో రెండో విడత సర్వే ప్రారంభించారు. ఎవరైతే కుటుంబ వివరాలను నమోదు చేసుకోలే దో వారి ఇళ్లకు వెళ్లి చెబుతున్నారు. అందుబాటులో లేకపోయినప్పటికీ ఈనెల 28 లోపు ఎలాగైనా వివరాలను తెలుసుకొని నమోదు చేసే పనిలో నిమగ్నమయ్యారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వము నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సి ఉంది. ఈ క్రమంలోనే పూర్తిస్థాయి కులగణన చేపడుతుంది. ఇంతకుముందు నిర్వహించిన సర్వే ప్రకారం 56. 33 బీసీలు ఉన్నట్లు సర్వేలో తేలింది. రాష్ట్రంలో సగం జనాభా కు పైగా బీసీలు ఉండడంతో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం చట్టబద్ధత కల్పించేందుకు గాను మరోసారి సర్వే చేపట్టింది. జిల్లాలో సర్వే ప్రారంభమైంది.

## ఉపాధ్యాయ ,అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేసా

కోదాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటినీ పరిష్క రించేదుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఫిబ్రవరి 27న జరిగే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కోదాడ పట్టణంలో పలువురు ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా జాక్టో సంఘ నాయకులతో కలిసి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉపాధ్యాయులు కోరుకుంటున్న సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డులు, మెరుగైన పి ఆర్ సి ఇప్పించడంతోపాటు మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి భర్తీ చేయిస్తానన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ఆరేళ్లుగా ఉపాధ్యాయ ఉద్యోగులతో ఉంటూ వారికి మద్దతుగా నిలిచాను అన్నారు. ఈ సమావేశం లో ఎస్ టి యు అధ్యక్ష కార్యదర్శులు ఒరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు, కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు, ఆర్బి రెడ్డి, వెంకటేశ్వర్లు, భాస్కర్, రూప్లా, ఆదినారాయణ, అంకిరెడ్డి, కాశీం, చంద్రశేఖర్, నరసింహారావు, రామాంజనేయులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి పైర్లకు అగ్గి తెగులు

నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మండలంలో యాసంగి సీజన్లో సాగుచేసిన వరి పైర్లకు అగ్గి తెగులు సోకింది. మండలంలోని ఆయకట్టు ఆయకట్టు లేని గ్రామాల్లో వరి సాగు చేశారు. వాతావరణంలో ఒక్కసారిగా ఏర్పడ్డ మార్పులతో పైర్లకు అగ్గి తెగులు సోకింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నివారణ చర్యలు చేపట్టారు. అదునులోనే రైతులు నాట్లు వేశారు. అధికారుల సూచనల మేరకు మందులను పిచికారి చేస్తున్నారు. అయినప్పటికీ అగ్గి తెగులు అదుపులోకి రావడం లేదు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహిస్తున్నారు. తెగుళ్ల సోకిన వరి పైర్లను పరిశీలించి వారు సూచనలు సలహాలు ఇస్తున్నారు. మండలంలోని వ్యవసాయ బోర్లు బావుల కింద కూడా వరి సాగు చేశారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడంతో అగ్గి తెగులు సోకింది. ఎండలు పెరుగుతుండడంతో పైర్లకు తెగుళ్ల సోకుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తమయ్యారు. అధికారులను సంప్రదిస్తూ నివారణ చర్యలను తీసుకుంటున్నారు. మండలంలో సాగర్ ఎడమ కాలువ కింద ఎక్కువ ఎకరాల్లో వరి సాగు చేశారు. తెగుళ్ల కారణంగా రైతులకు పెట్టుబడి కూడా పెరుగుతుంది.

## అమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

అనంతగిరి ఫిబ్రవరి 16 ప్రభాత వార్త: ఉప్పలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకు రాలు గునుగుల స్వరూప వెంకటరెడ్డి మామిడి తోటలో జరిగిన ఉప్పలమ్మ పండుగలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలన్నారు.గ్రామ దేవతల ఆశీస్సులు కోదాడ నియోజకవర్గ ప్రజలకు ఎల్లకాలం ఉండాలన్నారు.ప్రతి ఏడాది ఉప్పలమ్మ తల్లి పండుగ నిర్వహిస్తూ సంస్కృతి,సంప్రదాయాలను కొనసాగిస్తున్న గునుకుల స్వరూప వెంకట్ రెడ్డి ను అభినందించారు.ఈ



సందర్భంగా మండల నాయకులతో ఎమ్మెల్యే ముచ్చటించి మండల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బుర్రా పుల్లారెడ్డి,గునుకుల గోపాల్ రెడ్డి, భూక్యా బాబునాయక్,గుర్రం వెంకటరెడ్డి,బాల్ రెడ్డి,కిరణ్ రెడ్డి, నాగుల్ మీరా,నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గట్టు జాతరకు తరలిన మండల ప్రజలు

మునగాల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: గట్టు జాతరకు మునగాల మండల ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. చివ్వేముల మండలం దురాజ్పల్లి పెద్దగట్టు జాతర మొక్కులు తీర్చేందుకు భారీ సంఖ్యలో భక్తులు వెళ్లడం జరిగింది. రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జాతరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో హాజరై విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు వారి వారి మొక్కులు తీర్చేందుకు కోరిన కోరికలు నెరవేరాలని సంకల్పంతో బంధుమిత్ర సమేతంగా జనంతో జాతరకి తరలారు. ఆటోలపై ట్రాక్టర్ల పై డీసీఎం ద్వారా సందడి వాతావరణం లో బోనాలు చెల్లించుకున్నందుకు వెళ్లారు.

## ట్రాఫిక్ మళ్లింపు

కోదాడ టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాత వార్త.



సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపములోని దూరాజ్ పల్లి వద్ద ఆదివారం నుండి ప్రారంభం కానున్న లింగామంతుల జాతరను పురస్కరించుకొని 65నెంబర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ను మళ్లించారు. కోదాడప్రాంతంగుండా హైదరాబాద్ వెళ్లే వాహనాలను బాలాజీనగర్ వద్దగల ఫ్లైఓవర్ వద్ద నుండి హుజూర్నగర్ మీదగా వెళ్ళువిదముగా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంది. జాతర జాతీయ రహదారి వెంట ఉన్నందున భక్తుల భద్రత కొరకు ఈ ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు పోలీస్లు తెలిపారు. వాహనాదారులు, ప్రజలు పోలీస్ సిబ్బందికి సహరించాలని కోదాడ డి ఎస్ పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి కోరారు.

## యుద్ధభేరి ధర్నాను జయప్రదం చేయాలి

కోదాడ టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాత వార్త. కేంద్ర ప్రభుత్వం మార్చి నుండి అమలు చేయనున్న యూ పి ఎస్ కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న యుద్ధభేరి ధర్నాను విజయవంతం చేయాలనీ టీ ఎస్ సి పి ఎస్ ఈ యూ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు ఆదివారం కోరారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ తో ఉద్యోగుల భవిష్యత్తు కార్పొరేటర్ కు తాకట్టు పెట్టిసిట్టేనన్నారు. ఈ స్కీం కు వ్యతిరేకంగా మార్చి 2న



హైదరాబాద్ లొని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు.రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రణాళికలో చెప్పినట్లు సి పి ఎస్ విధానాన్ని రద్దుచేసి యూ పి ఎస్ విధానంలోకి వెళ్లకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ కోరారు. ఉద్యోగుల వాటా సొమ్ము చెల్లింపు లేనటువంటి పాత పెన్షన్ విధానం ద్వారానే ఉద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా సి పి ఎస్, యూ పి ఎస్ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన లు జరుగుతున్నాయాన్నారు. ఇప్పటికే జార్ఖండ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధాన్నాని అమలు చేస్తున్నారన్నారు.

## ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఈనెల 18న హైదరాబాదులో జరిగే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండలంలోని గ్రామీణ వైద్యులు కోరుతున్నారు. గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వ పరంగా గుర్తించి జీవో నెంబర్ 429 ప్రకారం 14 మందితో కమిటీని ఏర్పాటు చేసి కమ్యూనిటీ పారామెడిక్స్ గా శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని 2009లో 1273 జీవో విడుదల చేసిన అనంతరం 13వేల మంది ఆర్ఎంపీలు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులలో ప్రభుత్వ పరంగా శిక్షణ పొందాలని నేటికీ ప్రభుత్వము ఉత్తర్వులు ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 2009 జీవో ప్రకారం ఆరు నెలలు ప్రభుత్వపరంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవాలని కోరారు. మెడికల్ కౌన్సిల్ నమోదు చేస్తున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. ఆర్ఎంపీలపై దాడులను అరికట్టాలన్నారు. సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆర్ఎంపీలు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# భవన నిర్మాణ కార్మికుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

*భువనగిరి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

: బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఆదివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం , భువనగిరి లో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గొరిగే సోములతో కలిసి సిఐటియు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు క్యాలెండర్ , డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాడుతున్న సంఘం సిఐటియు అని తెలియజేశారు. కార్మికుల హక్కులు కోసం పోరాడుతూనే మరోవైపు వారికి సమబంధించిన జిఓ లను, అధికారుల పూర్తి సమాచారాన్ని వివరాలతో సహా ఈక్యాలెండర్ లో ముద్రించడం అభినందనీయమైన యూనియన్ ని కొనియాడారు. ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ఒక దిక్సూచిలా ఈ డైరీ ఉపయోగ పడుతుందని తెలియజేశారు.




ఈ ఆవిష్కరణలో బిసి డబ్లు ఎఫ్ జిల్లా కన్వీనర్ గొరిగే సోములు ,సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ , యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యురాలు కోట సుధారాణి, జిల్లా నాయకులు తూటి వెంకటేష్ , వేముల సైదులు , యస్ కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షునికి సన్మానం

*ఆలేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



ఆలేరు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ఉట్కూరి అశోక్ ను ఆదివారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, ప్రధాన కార్యదర్శి పులిపులుపుల మహేష్ ,ఐలి సందీప్ ,వడ్డేమాన్ నరేందర్, జిల్లా కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్, చంద్రశేఖర్, శంకర్ ,సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి మహేందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిఎంసి అధినేత

### నంగునూరు చంద్రశేఖర్ శోభారాణి దంపతులు

*రాజాపేట, ఫిబ్రవరి 16*



రాజాపేట మండల కేంద్రానికి చెందిన టిఎంసి అధినేత, శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ శోభారాణి దంపతులు ఆదివారం డాక్టర్ మార్త మాధురి డాక్టర్ విశాల్ రాజా ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మార్తా వెంకటేశం, కవిత, పెళ్లికూతురు తల్లిదండ్రులు మార్త జయశ్రీ జగదీశ్వర్, ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు బెజుగం రాజేశ్వర్ నంగునూరు రాజేశ్వర్ బెజుగం నాగ భూషణం, ఇమ్మడి నరసింహులు ఉప్పల శ్రీనివాసులు పెద్ది సంతోష్, బెజుగం చంద్రశేఖర్ బెజుగం శ్రీనివాసులు నాళ్ళ శేఖర్, పుల్లూరు శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు, మాశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లతోపాటు పలువురు ప్రముఖులు కూడా వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## కైలాసపురం వార్షిక ఉత్సవాలకు ఆహ్వాన పత్రికలు అందజేసిన అంజయ్య స్వామి

*రాజపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవా*



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన ఆలయ అర్చకులు వంగపల్లి అంజయ్య స్వామి కాచారం లోని కైలాసపురం ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలకు ఆదివారం రాజపేటలో ఆహ్వాన పత్రికలను అందజేశారు. శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి ఆలయ 28వ, వార్షికోత్సవం, అన్నపూర్ణ సత్రం 29 వ, వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని అంజయ్య స్వామి చెప్పారు. శివపార్వతుల కళ్యాణం రేణుక జమదగ్నిల కళ్యాణం, శ్రీ వాసవి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రాజపేట మండల యువజన విభాగం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరు రాజు, కుటుంబ సభ్యులకు, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, స్వప్న దంపతులకు గ్రామంలోని పలువురు ఆర్యవైశ్యులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## రమణియం గా రామయ్య కళ్యాణం:

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :*





భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లో నిత్య కళ్యాణం రమణీయం గా కొనసాగింది. ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు అనంతరం ఆరాధన సేవా కాలం నిత్యబలిహరణ తదితర పూజారి కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణ ధారణ యోక్త్రా ధారణ గావించి నిత్య కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా బేడ మండపంలో నిర్వహించారు దీనిలో పదుల సంఖ్యలో దంపతులు పాల్గొని నిత్య కళ్యాణాన్ని జరిపించుకున్నారు. తదుపరి మూలవిరాట్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు లడ్డూ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.

## మునిసిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు

*ఆలేరు ,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సమగ్ర కుటుంబ సర్వేలో ఎవరైతే వారి వివరాలు నమోదు చేసుకొనలేదు వారికి ప్రభుత్వం వారు మరో అవకాశం కల్పించిందని అన్నారు కుటుంబ సర్వేలో ఎవరైతే వివరాలు నమోదు చేసుకోలేదు వారు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రం నందు ఫిబ్రవరి 16 నుండి 28 వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వారి వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు

## పేద ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్య సేవలు

*బూర్గంపహాడ్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:*

భద్రాచలం నేతాజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మొరంపల్లి బంజర గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ సుజాత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలో పేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎముకలు వైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కాకర్ల మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం ప్రజలకోసం కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించానే లక్ష్యంతో ఆర్థోపెడిక్ లాప్రోస్కోపిక్ సేవలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. తమ వైద్యశాల నందు లాప్రోస్కోపీ వైద్య సేవలు తక్కువ కోత , తక్కువ ఖర్చు , త్వరగా కోలుకునే లాగా అత్యాధునిక వైద్య చికిత్సలతో పాటు ఆర్థోపెడిక్ వైద్య సేవలు ఎముకలు విరిగిన వారికి ఆపరేషన్లు, అలాగే మోకాళ్ళ కీళ్ల మార్పిడి ఆపరేషన్లు , కీళ్లవాతానికి సంబంధించిన సమస్యలకు, యాక్సిడెంట్ కేసులకు, అన్ని ఎమర్జెన్సీ కేసులకు 24 గంటలు వైద్యం అందిస్తామని తెలిపారు. తాము అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు లీలీ ఆర్థో డాక్టర్ హేమంత్. కాకర్ల, శిబిరానికి వచ్చిన 200 మంది ప్రజలకు అవసరమైన వారికి గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్ష, షుగర్ పరీక్ష ఉచితంగా నిర్వహించే ఉచితంగా మందులు అందజేశారు. తాము ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి, విజయవంతం చేసినందుకు ప్రజలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు జక్కిరెడ్డి. శ్రీనివాస రెడ్డిడాక్టర్ నరసింహారెడ్డి బంజర ప్రముఖులు సారెడ్డి దామోదర్ రెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, సోము ఆదిరెడ్డి, చేతుల పెద్ద రత్నం, అలవాల సీతారామరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, మూల లక్ష్మిరెడ్డి, చేయూత ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

**జనగామ టౌన్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో 14వరోజు ఆదివారం స్పెల్ 3 ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయి. ఈసందర్భంగా జిల్లాలో జరిగిన మొదటి, రెండవ సెషన్లలో భాగంగా మొత్తం 339మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 161మంది విద్యార్థులకు గాను 8మంది విద్యార్థులు గైర్హజరు కాగా, 153మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 195మంది విద్యార్థులకు గాను 9మంది విద్యార్థులు గైరాజరు కాగా, 186మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండుసెషన్లలో కలిపి 356మంది విద్యార్థులకు గాను 17మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 339మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే.జితేందర్‌రెడ్డి జనగామలోని పలు పరీక్షాకేంద్రాలను సందర్శించారు. అలాగే జిల్లా పరీక్ష నియంత్రణ అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్ జఫర్‌గఢ్, జనగామ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

## జనగామలో కారు బీభత్సం..

### - సంఘటనలో ఐదుగురికి తీవ్రగాయాలు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని సూర్యాపేట రోడ్డులో అతివేగంతో అదుపుతప్పిన ఓ కారు రోడ్డుపక్కన నడుస్తున్న పాదచారులతోపాటు పక్కన నిలిపిఉన్న బైక్‌లపైకి దూసుకెళ్లిన సంఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడగా పలు బైకులు ధ్వంసమైన సంఘటన ఆదివారం నెలకొంది. సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల



ప్రకారం... సూర్యాపేట రోడ్డులోని బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం ముందు జనగామ చౌరస్తానుంచి నెల్లుట్ల వైపు వెళ్లుతున్న ఏపీ 36 ఎటీ 1179నంబరుగల కారు అతివేగంతో రోడ్డుపక్కన నడుస్తున్నవారిని ఢీకొంటూనే రోడ్డుపక్కన నిలిపిన వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈసంఘటనలో రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికిచెందిన కొయ్యడ రాకేష్, రఘునాథపల్లికి చెందిన కొయ్యడ శ్రావణ్, సింగిరెడ్డి సంతోష్‌కుమార్, గుంటూరు జిల్లాకుచెందిన పెరువాల మేరీ, నెల్లుట్లకు చెందిన దామెర కల్పనలు తీవ్రంగా గాయపడినట్లుస్థానికులు తెలిపారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా, సంఘటనపట్ల ఒక్కసారిగా స్థానికులు దిగ్భ్రాంతికి గురై కారులో ఉన్న వారిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటనకు బాధ్యులైన వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సంఘటనపై కేసునమోదుచేసి సీసీ పుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపారు

## బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ శైవక్షేత్రం ఒక్కటైనా కొడవటూరు సిద్దేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ, ఆలయ ప్రధాన అర్చకులు ఓం నమశివయా, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బాల్యమిత్రుల భరోసా

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**

కడదాకా కాకుండా కడతేరినంక కూడా అతని కుటుంబానికి బాసరగా నిలిచారు బాల్యమిత్రులు. 1985-86 సంవత్సరం 10వ తరగతి మిత్రులు సుమారు 40ఏళ్ల అవుతున్నా వారి స్నేహాన్ని ఏమాత్రం మరిచిపోకుండా కలిసిమెలిసి ఉంటున్నారనడానికి ఈ సంఘటన నిదర్శనం. బచ్చన్నపేట మండలకేంద్రంలోని ఇటీవల నిరుపేద ఆటో కార్మికుడు గుంటిపల్లి శ్రీనివాస్ అకాలమరణం చెందడంతో బాల్యమిత్రులు ఎంతో బాధపడ్డారు. నిలువ నీడలేని ఆకుటుంబానికి పెళ్లీడుకొచ్చిన కూతురు, కొడుకును చూసి వారు చలించిపోయారు. ఎప్పుడో 40 ఏళ్ల కింద పదవ తరగతి తర్వాత



విడిపోయిన మిత్రులు ఇప్పటికీ నిత్యం వాట్సాప్ గ్రూప్‌లో శుభకార్యాలలో, వేడుకలలో తరచూ కలుస్తూనే ఉన్నారు. మిత్రుని బాధలు వారి వాట్సాప్ గ్రూప్‌లో తెలియపరచగానే అందరూ తమవంతు సహాయంగా ఆర్థికసాయం చేయడానికి ముందుకు వచ్చి అమ్మాయిపేరున పెళ్లికి లక్ష రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ మిత్రుడు కుటుంబ సభ్యులకు అందించారు. నాకెందుకులే అని నిమిషానికి మర్చిపోయే ఈ రోజుల్లో 40 ఏళ్లుగా వారి బాల్య స్నేహాన్ని గుండెల్లో భద్రపరచుకుంటూ సంతోషంలో, దుఃఖంలో అండగా ఉంటున్నందుకు ఎందరికో ఆదర్శం. ఇలా ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మేము ఒంటరైపోయామని బాధపడుతున్న సందర్భంలో శ్రీనివాస్ బాల్యమిత్రులు మాకెంతో భరోసా ఇచ్చి బంధువులు అయ్యారని వారి సహాయం ఎల్లకాలం మర్చిపోలేమని ఈసందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో దొంతుల చంద్రమౌళి, పెద్దెట్టి వేణుగోపాల్, దేవరకొండ వెంకట్, పస్నీరు సత్యం, బొమ్మెన శ్రీనివాస్, భేతి శ్రీధర్, జిల్లా శ్రీనివాస్, తడకపల్లి నర్సింహులు, షంషేర్, పి.మల్లారెడ్డి, తుపాకుల బాల నారాయణ, గుంటుపల్లి పరమేశ్వర్, గుంటుపల్లి హరిరాములు, హరి, గుంటుపల్లి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి దాతల విరాళాలు

**నర్మెట, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**

ఆలయ అభివృద్ధికి విరాళం మండలకేంద్రంలో అతిపురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకోగా గంగం నరసింహారెడ్డి భక్తులు గ్రామప్రజలతో



సహకారంతో పునర్నిర్మాణ పనులు చేపట్టారు. అట్టి పనులు పూర్తయిన సందర్భంగా దాతలు పాతురు మాధవి, మల్లారెడ్డి 20,116 దేవలపల్లి ప్రఫుల్ల ప్రభాకర్ రూ.51,116 ఆకులఅంజలి రామచందర్ రూ.11,116 పాతూరి స్వాతి పద్మారెడ్డి రూ.10,016 ఆలయ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి కి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జంగిటి అంజయ్య నన్నారపు వెంకటరెడ్డి, దేవులపల్లిప్రతాప్, భాగ్యలక్ష్మీ, కొండ బాలయ్య, భూక్యభవన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాచేస్తే కఠినచర్యలు

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**

అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బచ్చన్నపేట ఎస్ఐ ఎస్.కె.హమీద్ హెచ్చరించారు. ఆదివారం బచ్చన్నపేట మండలకేంద్రంలో పెట్రోలింగ్ తనిఖీల్లో భాగంగా నక్కవానిగూడెం రోడ్డు వైపు పెట్రోలింగ్ చేస్తుండగా ఆరు ట్రాక్టర్లు ఇసుకలోడుతో వస్తుండగా వాటిని ఆపి పరిశీలించి ఎటువంటి అనుమతి పత్రాలు లేనందున సదరు ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు. వారు సదాశివపేట వాగు నుండి ఇసుకను లోడు చేసుకుని వస్తున్నట్లు తెలిపారన్నారు. అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



## పలువురును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**నర్మెట, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :**



అనారోగ్యానికి గురైన వారిని, ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని వివిధ గ్రామాలకుచెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను జిల్లా, మండలపార్టీ నాయకులు ఆదివారం సందర్శించి వారిని పరామర్శించారు. ఈసందర్భంగా నర్మెట మండలంలోని మచ్చుపహాడ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కార్యదర్శి పరిధిల యాదయ్య గత కొద్దిరోజుల క్రితం సర్జరీ జరిగిన విషయం తెలుసుకొని వారిని పరమశించి మనోధైర్యం చెప్పారు. అదేవిధంగా ఇసుకపోయితండాకు చెందిన రాజకుమార్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీర్వగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా ఇంటికి వెళ్లిపరామర్శించారు. అలాగే బొమ్మకూరు గ్రామానికి చెందిన మాలోతు చందర్ కుమారుడు మాలోత్ హనుమంత్ పురుగుల మందుతాగి ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా అతడిని పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, రాజబోయన లక్ష్మీనారాయణ, చెవుల పరిసరాములు, వంగ భూపాల్ రెడ్డి, గొల్లపల్లి బాలచందర్, బుర్ర నరేష్, ఇనగల రవీందర్ రెడ్డి, గొట్టె రాజశేఖర్, భూక్య భవన్, రావుల బిక్షపతి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దంపతులకు నేతల ఆశీర్వాదం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త**

నూతన దంపతులను పలువురు నేతలు ఆశీర్వదించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన చింతకాయల లక్ష్మీనారాయణ-సరోజనల కుమారుడు వినయ్ వివాహం స్నేహతో



ఆదివారం జరిగింది. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అలాగే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట ఆయా పార్టీల మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పలు శుభకార్య కార్యక్రమంలో పాల్గన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 16**

నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన లింగంపల్లి అంజనేయులు కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.. మరియు నకిరేకల్ పట్టణానికి చెందిన చౌగోని సంతోష్ కుమారుడి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని.శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన ఆవుల వీరయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.నకిరేకల్ మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన టేకుల లింగారెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత .శ్రీనివాస్ గౌడ్ లింగాల వెంకన్న కౌన్సిలర్లు



బానోతు వెంకన్న లక్ష్మీనారాయణ గౌడ్ పోతుల రవి రాజు పాల్గొన్నారు




# వెంకటాపూర్ లో మూడేళ్లయిన ముందుకు సాగని రోడ్డు పనులు

**అసంపూర్తి పనులతో ప్రజల అవస్థలు**

**పనులు వెంటనే పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశం**

**ఈవో ఏటి ఆలస్యంతో పనులకు ముందుకు సాగడం లేదు**

**పి ఆర్ ఏ ఈ పూర్ణచందర్**

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయి. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మండలంలోని నర్సాపూర్ నుండి రాజేశ్వర్ రావు పల్లి జూబ్లీ నగర్ లింకు రోడ్డుకు రూపాయలు 2 కోట్లు నిధులు మంజూరు జరిగాయి. నర్సాపూర్ నుండి పాలంపేట వరకు రూపాయలు 2 కోట్లు రోడ్డు పనులకు మంజూరు చేశారు. పాలంపేట నుండి లక్ష్మీదేవి పేట వరకు రూపాయలు కోటి 30 లక్షలతో రోడ్డు పనులకు నిధులు కేటాయించారు. అలాగే నల్ల కాలువ నుండి నల్లగుంట గ్రామం వరకు 90 లక్షలు నిధులు మంజూరు చేశారు. నిధులు మంజూరు కాగా కాంట్రాక్టర్ టెండర్ వరకు అగ్రిమెంటు పూర్తి అయింది. ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. పనులు కొంతవరకు ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ పనులను అసంపూర్తిగా వదిలి వేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు లక్ష్మీదేవి పేట నుండి పాలంపేటకు వెళ్లే రోడ్డు కంకర పోసి వదిలి వేయడంతో వాహనాలు అదుపుతప్పి ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే నల్ల గుంట, నర్సాపూర్,



జూబ్లీనగర్, రాజేశ్వరరావు పల్లె, పాలంపేట, లక్ష్మీదేవి పేట రోడ్ల పరిస్థితి కూడా ఇబ్బందికరంగానే ఉంది. రోడ్డుకు సైడ్లు కట్ చేసి కంకర పోసి రోలింగ్ చేయకుండానే వదిలివేశారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు రావడం ఎన్నికల కోడ్ సందర్భంగా పనులను కాంట్రాక్టర్ చేయకుండానే వదిలివేశాడు. తిరిగి పనులు ప్రారంభించా లనుకుంటే అగ్రిమెంట్ కాలం చెల్లడంతో ఈవో ఏటి కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. అయితే గత మూడు సంవత్సరాల నుండి ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై మంత్రి సీతక్క దృష్టి పెట్టి అధికారులను వాటి కాంట్రాక్టర్లను పనులను వేగవంతంగా పూర్తి చేసే ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ఈవో ఏటి కారణంగా పనులు ఆలస్యం**

వెంకటాపూర్ పిఆర్ఏఈ పూర్ణచందర్ వెంకటాపూర్ మండలంలో పంచాయతీరాజ్ కు సంబంధించిన రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు శాఖ పరంగా చర్యలు తీసుకుంటున్నామని పి ఆర్ ఏ పూర్ణచందర్ తెలిపారు. ఈ పనులపై మంత్రి సీతక్క సైతం సంబంధిత కాంట్రాక్టర్ను అధికారులను ఆదేశించారని అన్నారు. అయితే ఆలస్యం అయినా కారణంగా అగ్రిమెంట్ కాలం చెల్లిందని దీనితో తిరిగి అగ్రిమెంట్ చేసుకోవడం కోసము ఈవో ఏటి రావడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈవో ఏటి రాగానే సదర్ కాంట్రాక్టర్ చేత పనులు ప్రారంభించి, వెంటనే పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కల్పిస్తామని ఆయన ప్రభాతవార్తకు వివరించారు.

# ఆదర్శం అప్పని (వి)జయదేవ్

**ములుగు జిల్లాలో సైన్స్ టెక్నాలజీని పెంపొందిస్తున్న జిల్లా సైన్స్ అధికారి**

**జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ లో ములుగు జిల్లా విద్యార్థుల ప్రభంజనం**

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** సైన్స్ విజ్ఞానం పట్ల విద్యార్థులను నిష్ణాతులను చేయడంలో ములుగు జిల్లా సైన్స్ అధికారి కృతార్థులయ్యారు. ములుగు జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను విద్యార్థుల్లో సైన్స్ విజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తూ విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ఆ అధికారి తనకు తానే సాటిగా ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని విద్యార్థులు గైడ్ టీచర్ల సహకారంతో ప్రాజెక్టులు తయారు చేస్తూ సైన్స్ ఫెయిర్ ల లో పాల్గొంటూ రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి అవార్డులు కైవసం చేసుకుంటున్నారు. ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పానిని ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారుల ప్రోత్సాహంతో ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, గైడ్ సైన్స్ టీచర్ల సహకారంతో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు తయారు చేస్తూ పోటీలలో పాల్గొంటూ తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ఒకప్పుడు కేవలం మండల జిల్లా స్థాయికి పరిమితమైన ములుగు జిల్లా కీర్తి నేడు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయ



స్థాయిలో పాల్గొని అవార్డులు గెల్పొందుతూ గుర్తింపు తీసుకువచ్చారు. ఆయన తన వృత్తినిబద్ధతతో చేపడుతున్న పలు సైన్సు కార్య క్రమాల ను విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు జిల్లా అధికారులు అభినందిస్తున్నారు. కేవలం సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ మాత్రమే కాకుండా జిల్లా వ్యాప్తంగా నేషనల్ గ్రీన్ కాప్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి కార్య క్రమాలను శక్తి వంచన లేకుండా నిర్వహిస్తూ విద్యార్థులకు ప్రతి కార్యక్రమంలోపల పాల్గొనే విధంగా స్ఫూర్తిని నింపడంలో తనదైన శైలిని చూపిస్తున్నారు. అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో మురళినివిరాన్మెంట్ డే కాంపి టీషన్స్ నిర్వహించారు, 200 మంది విద్యార్థులచే ఎల్ఈడి ట్యూబ్ లైట్ల తయారీ వర్క్ షాప్ ను నిర్వహించారు, వేస్ట్ టు వెల్త్ అనే కార్యక్రమం కింద వ్యర్థ పదార్థాల నుంచి ఉపయోగకరమైన, అలంకరణ తదితర వస్తువుల పోటీని కూడా నిర్వ హించారు ఈ కార్యక్రమాలలో విద్యార్థులు సంతోషకరంగా పాల్గొనమే కాక ఇలాంటి కార్య క్రమాలు మళ్లీ ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూసే విధంగా కార్యక్రమాలను నిర్వహించడంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ యొక్క పాత్ర ఎంతో ఉందని చెప్పవచ్చు. జిల్లా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు నేషనల్ గ్రీన్ కాప్స్ ఆధ్వర్యంలో విద్యార్థులచే మట్టి గణపతుల తయారీ ఎకో ఫ్రెండ్లీ దీపావళి ఎకో ఫ్రెండ్లీ రాఖీ వంటి తదితర ఉపయుక్తమైన కార్యక్రమాలను విద్యార్థులచే చేపించడంలో తనకు తానే సాటి అని నిరూపించు కున్నారు. తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్లో మన జిల్లా నుండి జాతీయస్థాయికి వెళ్లినటువంటి పాఠశాల రోజా మిస్టికా కాన్వెంట్ స్కూల్, మంగపేట విద్యార్థులు తలారి త్రినిధి బృందం వారు తయారు చేసిన స్మార్ట్ డెస్క్ ఫర్ ప్రీ ప్రైమరీ స్టూడెంట్స్ ప్రాజెక్టు అంతర్జాతీయ ప్రతినిధుల ప్రశంసలు అందుకొని ఇన్నొవేషన్స్ 101 2022 జాబితాలో నిలిచింది. ఇది మన ములుగు కు గర్వకారణమని పలువురు పేర్కొంటున్నారు.

# పలు శుభ కార్యాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత. శ్రీనివాస్ గౌడ్

**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 16**



10 వ వార్డుకు చెందిన చౌగోని లక్ష్మయ్యసైదమ్మ మనుమడు మరియు చౌగోని సంతోష్మమత కుమారుడి ప్రథమ జన్మదిన వేడుక, శ్రీ సత్యసాయి ఏ/సీ ఫంక్షన్ హాల్ నందు జరగగా మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితశ్రీనివాస్ పాల్గొని చిన్నారి అకిరా నందన్ ను ఆశీర్వ దించారు మరియు సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆవుల వీరయ్య మంగమ్మ కుమారుడు వంశీకృష్ణజ్యోతి లో వివాహ వేడుక లో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితశ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి రావడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న కౌన్సిలర్ చౌగొని అఖిల . లక్ష్మణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

**కొండమల్లేపల్లి,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి శ్రీనివాస్‌రెడ్డి తన మనుమరాలు దూదిపాల సంజనారెడ్డి,రాంనితిన్‌రెడ్డిల శుభకార్య వేడుకలకు హాజరైన ఆయనను మండల సీనియర్ పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు,హెల్త్‌కార్డులతోపాటు ఇండ్ల స్థలాలకు ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందిస్తుందని అన్నారు.జర్నలిస్టులకు వర్క్‌షాపులు నిర్వహించి వార్తలపట్ల నైపుణ్యాన్ని,రచనా విధానాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాషా,నంద్యాల వెంకటేశ్వర్లు,బూడిద శ్రీనివాస్ యాదవ్,చిలువేరు శ్రీధర్,పెద్దిశెట్టి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బాదం

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ గారి సిసి అయినా భరత్ కుమార్ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, కార్యదర్శి సహోదరు రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు కాసిడి సుదర్శన్ రెడ్డి, రైస్ మిల్లర్లు మహిపాల్ రెడ్డి, రేపాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ క్రీడా ముగింపు కార్యక్రమానికి హాజరైన ఎస్పీ శరత్చంద్ర పవర్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 16*





నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన మిషన్ పరివర్తన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా క్రీడా స్ఫూర్తితో హోరా హోరీగా సాగిన కబడ్డీ క్రీడా పోటీలు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ యువతకు మిషన్ పరివర్తన్ యువ తేజం అనే కార్యక్రమంలో ద్వారా జిల్లా వ్యాప్తంగా దాదాపు 450 జట్లు గత 15 రోజులుగా మండల స్థాయి,డివిజన్ స్థాయిలలో నిర్వహించి గెలుపొందిన అభ్యర్థులకు నేడు యం.జి కళాశాల మైదానంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కబడ్డీ క్రీడా ముగింపు పోటీలకు జిల్లా ఎస్పీ ముఖ్యతిదిగా పాల్గొని వీక్షించి మొదటి బహుమతిగా మిర్యాల గూడ, రెండవ బహుమతిగా నల్లగొండ,మూడవ బహుమతిగా దేవరకొండ జట్లకు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పోలీస్ శాఖ నిర్వహించిన కబడ్డీ పోటీల్లో యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటి హోరా హోరీగా పోరాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ గ్రామీణ యువతలో ఉత్సాహం పెంపొందిస్తుంది క్రీడా నైపుణ్యాలు వెలికితీసి వారిలో క్రీడా స్ఫూర్తి,క్రమశిక్షణ,స్నేహ భావం పెంపొదించుటకు గాను మరియు పోలీసులకు మరియు యువత మధ్య స్నేహ భావం పెంపొందిస్తూ నల్లగొండ జిల్లాను మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసై, పెడ దారిన పడకుండా ఈ క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని,క్రీడల వల్ల మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వం మరియు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. జీవితంలో ముందుకు సాగాలంటే క్రీడలు ఎంతగానో తోడ్పడతాయి అన్నారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వ్యాయామ ఉపాధ్యాయులకి, ఆర్గనైజర్లకి, పోలీస్ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మోనిక ఐపీఎస్,యస్. బి డీఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,డీఎస్పీ విఠల్ రెడ్డి,సిఐలు రాజశేఖర్ రెడ్డి,నాగరాజు,కరుణాకర్,ధనంజయ, ఆర్.ఐ సురప్పా నాయుడు శాలిగౌరారం ఎస్ఐ సైదులు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు

*కట్టంగూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



మండలంలోని బొల్లేపెల్లికి చెందిన మాజీ ఎంపిటీసీ, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ది యాదగిరి గౌడ్ ధనలక్ష్మిల కుమారుడు పెద్ది మహేందర్ గౌడ్ మనస్విల వివాహానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో రాష్ట్ర గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, కట్టంగూర్ మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, నార్కట్పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద సుక్కయ్య గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు కొండ శ్రీను గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, అయితగోని నరసింహ గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, బుచ్చాల వెంకన్న గౌడ్, బెజవాడ సైదులు, ముత్యాల లింగయ్య, బండారు కృష్ణ, మర్రి రాజారత్నం, ఎర్ర వెంకన్న, ఐతగోని సైదులు గౌడ్, బండారు ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక హజరత్ అబ్బాస్ దర్గా

......ఉత్సవాలకు ముస్తాబవుతున్న దర్గా..

...ఈ నెల **21** నుండి **23** వరకు **56**వ ఉర్సు ఉత్సవాలు

..ఉర్సు,మక్కా మహేశ్వరస్వామి కళ్యాణం ఒకేసారి నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత

....హాజరుకానున్న పలువురు ప్రముఖులు





**చింతపల్లి,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో జాన్పహాడ్గా పేరుగాంచిన అజహరత్ అబ్బాస్ దర్గా ఉత్సవాలకు ముస్తాబవుతోంది. చింతపల్లి మండలం పికె మల్లేపల్లిలో కొలువైన ఈ దర్గా 56వ ఉర్సు ఈ నెల 21 నుండి ప్రారంభం కానున్నాయి. మూడురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు మహబూబ్నగర్, రంగారెడ్డి, హైద్రాబాద్, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు,ప్రకాశం,ఖమ్మం,వరంగల్, మెదక్ తదితర జిల్లాలనుంచి భక్తులు తరలి రానున్నారు.దర్గాను దర్శిస్తే శరీరంలోని రుగ్మతులు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

**ఓ వైపు ఉర్సు,మరోవైపు భక్త మహేశ్వరుడి కళ్యాణం:**

అజహరత్ అబ్బాస్ కిందిభాగంలో ఉండగా,గుట్ట పై భాగంలో మక్కా మహేశ్వరస్వామి ఆలయం ఉంటుంది.ప్రస్తుతం ఇక్కడ ఓ వైపు మహేశ్వరస్వామి ఉత్సవాలు,మరోవైపు దర్గాలో ఉర్సు జరగడం ఇక్కడి ప్రత్యేకత.ఇకపోతే హిందూ ,ముస్లీంల ఐక్యతకు ప్రతీకగా ఈ దర్గా నిలించిందని చెప్పవచ్చు.గుట్టపై శ్రీ వినాయకస్వామి, మహేశ్వరస్వామి, ఉమా మహేశ్వర దేవి,ఆంజనేయస్వామి ఆలయాలతోపాటు నవగ్రహ విగ్రహాలను ప్రతిష్టించారు.ఈ ఉత్సవాల సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన 75 అడుగల ఎత్తుగల మక్క మదీన శివలింగం నమూనా లంకరణలు అమితంగా ఆకర్షిస్తాయి.

**వెళ్లే మార్గం:** చింతపల్లి మండలం మాల్ ,కుర్మేడు కురంపల్లి,సాయిరెడ్డి గూడెం మెదుగుల,మల్లేపల్లి మీదుగా బస్సు సౌకర్యం ఉంది.ఉర్సు సందర్భంగా అన్ని రూట్లలో బస్సులను ఏర్పాటు చేశారు.3 రోజులు అన్నదానం ఉంటుంది.

**హాజరుకానున్న మంత్రులు,ఐఏఎస్ అధికారులు:**

అజహరత్ అబ్బాస్ దర్గా ఉత్సవాలలో 60 ఏళ్ల నుంచి ఈ ప్రాంతానికి చెందిన మంత్రులు, ఐఏఎస్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావడం ఆనవాయితీ. ఉత్సవాలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి, సినీమాటోగ్రఫీ,రోడ్లు,భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి,మాజి మంత్రి కుందూరు జానారెడ్డి,నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠితోపాటు మాజి ఎమ్మెల్యేలు,మంత్రులు ,పలువురు అధికారులు ఈ ఉత్సవాకు హాజరుకానున్నారు.

## అభిమానుల అభివాదం

*నార్కట్పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 16*



అభిమానుల అభివాదాన్ని అందు కున్నారు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షు రాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.ఖమ్మం జిల్లా పర్యటన వెళ్తూ మార్గమధ్యలో నార్కట పల్లిలో అభిమానులు పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ఆగి వారి స్వాగతాన్ని అందు కున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ బోనగిరి దేవేందర్, తెలంగాణ జాగృతి నకరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ డా.టీజీ లింగం గౌడ్ వారి కుటుంబ సభ్యులు బన్నీ, సూర్య తిరుమల, తారక్ రామ్,లు కలిసి ఆమెకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె జాగృతి బాధ్యులుగా వారు అందిస్తున్న సేవలను ప్రశంసించారు,సేవా కార్య క్రమాలను ముందుకు సాగించాలని సూచించారని తెలిపారు. చిన్నారులను ఆశీర్వదించారు.

## బిజెపి అభ్యర్థి గెలుపు పక్క - సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

*నార్కట్పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 16*

నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన పులి సర్వోత్తం రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నరని ధీమా వ్యక్తం చేశారు జిహెచ్ఎమ్సి సరూర్నగర్ బిజెపి కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల అధ్యక్షులు కొరివి శంకర్ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో పలువురు ఉపాధ్యాయ ఓటర్లను కలిసి పులి సర్వోత్తమ్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య,జిల్లా నాయకులు పాల్వాయి భాస్కరరావు,మునుకుంట్ల గణేష్, నడింపల్లి శ్రవణ్ కుమార్, మెడబోయిన శ్రీనివాస్, తరాల శ్రీనివాస్,వడ్డేగోని రామలింగం,రామన్నపేట మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి,అజయ్,పానుగుల శివకుమార్ పాల్గొన్నారు.



## ప్రహరీ గోడ నిర్మించాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** స్థానిక గ్రంథాలయ భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని పలువురు కోరుతున్నారు. 1987లో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ముందుగా నడిగూడెం బస్టాండ్ లో ఉన్న ఒక గదిలో గ్రంథాలయాన్ని నిర్వహించారు. ఆ తర్వాత పక్కాభవనాన్ని నిర్మించారు. ప్రహరి గోడ లేకపోవడంతో గ్రంథాలయ ఆవరణలో పలు రకాల జంతువులు సంచరిస్తున్నాయి. చెత్తాచెదారం పేరుకుపోయింది. గతంలో అధికారులకు ప్రహరీ గోడ నిర్మాణ విషయమై తెలియజేశారు. నేటికీ అమలుకు నోచుకోలేదు. మండలంలో ఒకే శాఖ గ్రంధాలయం ఉంది. వివిధ రకాల పుస్తకాలు పత్రికలు గ్రంథాలయంలో పాఠకులకు అందుబాటులో ఉంచారు. నిత్యం ఎంతోమంది పాఠకులు గ్రంధాలయానికి వచ్చి పుస్తకాలు పత్రికలను చదువుతారు. ప్రహరీ గోడ నిర్మించి ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

# మేళ్లచెరువు మండలంలో 12 ఎంపిటిసి స్థానాలు, 60 పోలింగ్ కేంద్రాలు

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన మండలస్థాయి సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్అలీ మాట్లాడుతూ మండలంలో 12 ఎంపిటిసి స్థా నాలు, ఒక జడ్పీటిసి స్థానాలకు 60 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. కందిబండ ఎంపిటిసి 1, పోలింగ్ కేం ద్రాలు 3, ఓటర్లు-2,126, కందిబం డ ఎంపిటిసి 2, పోలింగ్ కేంద్రాలు 5, ఓటర్లు- 2,361, వెల్లటూరు ఎంపిటిసి, పోలింగ్ కేంద్రాలు 4, ఓటర్లు- 2,295, మేళ్లచెరువు ఎంపిటిసి 1, పోలింగ్ కేం ద్రాలు 4, ఓటర్లు- 2670, మేళ్ల చెరువు ఎంపిటిసి 2, పోలింగ్ కేంద్రాలు 4, ఓటర్లు- 2675, మేళ్లచెరువు ఎంపిటిసి 3, పోలింగ్ కేంద్రాలు 4,ఓటర్లు- 2685, మేళ్లచెరువు ఎంపిటిసి 4, పోలింగ్ కేంద్రాలు 6, ఓటర్లు- 3,808, వేపలమాదారం ఎంపిటిసి, పోలింగ్ కేంద్రాలు 4, ఓటర్లు- 2373, హేమ్లతండా ఎంపిటిసి, పోలింగ్ కేంద్రాలు 10, ఓటర్లు- 4290, రామాపురం ఎంపిటిసి 1, పోలింగ్ కేంద్రాలు 5, ఓటర్లు-3150, రామాపురం ఎంపిటిసి 2, పోలింగ్ కేంద్రాలు-6, ఓ టర్లు- 3117, రేవూరు ఎంపిటిసి, పోలింగ్ కేంద్రాలు 5, ఓటర్లు- 2,902, మొత్తం మీద ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలకు 60పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మంగలికుంటతండా, నల్లబండగూడెం ఓటర్లు, కందిబండ ఎంపిటిసి 2వ స్థానంలో ఉంటారని, మంగలికుంటతండా, నల్లబండగూడెం గ్రామ పంచాయి తీల ఓటర్లను కందిబండ ఎంపిటిసి -2వ స్థానంలో కలిపామని అన్నారు. వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా గ్రామ పంచాయితీల ఓటర్లను మేళ్లచెరువు ఎంపిటిసి -4వ స్థానంలో కలిపామని అన్నారు. జగ్గుతండా, కప్పలకుంటతండా, దుబ్బతండ గ్రామపంచాయితీల ఓటర్లను హేమ్లతండా ఎంపిటిసి స్థానంలో కలిపామని అన్నా రు. యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామ పంచాయితీల ఓటర్లను రామాపురం ఎంపిటిసి- 2 లో కలిపామని అన్నారు. మండలంలో 12 ఎంపిటిసి స్థానాలకు, జడ్పీటిసి స్థానానికి 60 పోలింగ్ కేంద్రాల ద్వారా 34,397 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్,సూపరిండెంట్ మహ్మద్ అబ్దుల్ సుభానీ,గోపిశెట్టి చంద్రకళ,షేక్ అబ్దుల్ రహమాన్,ఆకాశపు పవన్‌కుమార్,మోసిన్,గురవారెడ్డి,ఉపేందర్,నాగేం ద్రబా బు,సునిత, రషీద్,రామకృష్ణ,వెంకటేశ్వర్లు,శ్యామ్‌కుమార్,దీప్తి,రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు,మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి వ రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ఎనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 18 న హైదరాబాదులో జరిగే గ్రామీణ వైద్యుల బహిరంగ సభను విజయవంతం

## .డివిజన్ ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :*

ఫిబ్రవరి 18న హైదరాబాదులో జరిగే గ్రామీణ అనుభవ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని హుజూర్ నగర్ డివిజన్ ఆర్ఎంపీ సంఘం అధ్యక్షులు ఎస్.కె మన్సూర్ అలీ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో జరిగిన హుజూర్ నగర్ డివిజన్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియే షన్ సంఘ ముఖ్యుల సమావే శం లో ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభకు హుజూర్ నగర్ నియోజ కవర్గం లోని ఏడు మండలాల లోని ఆర్.ఎం.పి, పి.ఎం.పి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్య లో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపును ఇవ్వాలని దశాబ్దాలుగా అనుభవ వైద్యుల సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి గుర్తింపును సాధించుకొనుటకు ఐకమత్యమే బలమని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు మొట్టమొదటిసారి గా ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వ పరంగా గుర్తించి జీవో నెంబర్ 429 ప్రకారం కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని 2009 సంవత్సరం లోనే 1273 జీవో ద్వారా 13,000 మంది ఆర్ఎంపీలు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్స్ లలో ప్రభుత్వ పరంగా శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. మిగిలిన వారికి శిక్షణ కొరకు సంఘాల పరంగా ఎన్నో వినతి పత్రాలు ఇచ్చి ప్రభుత్వ అనుమతి కొరకు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో 2009 జీవో ప్రకారం ఆర్.ఎం.పి పిఎంపి లకు ఆరు నెలలు ప్రభుత్వ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేసిన విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆర్ ఎం పీ,పీ ఎంపీల పై నమోదు చేస్తున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆర్ఎంపీల పై



దాడులను నిలిపివేయాలని అన్నారు. అనంతరం హాలో ఆర్.ఎం.పి చలో హైదరాబాద్ పోస్టర్లను కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ బాబు, చింతలపాలెం,మఠంపల్లి మండలాల ఆర్.ఎం.పి సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వర్లు షేక్ శంషుద్దీన్ హుజూర్ నగర్ నేరేడుచర్ల పాలకవీడు మండలా ల ఆర్ఎంపి సంఘం ప్రధాన కార్యదర్శులు సన్నిధి వెంకటే శ్వర్లు, కే లింగయ్య, కే జానయ్య బి రామారావు, బ్రహ్మం, షేక్ మీరా, పూల రాజు, ఏడు కొండ లు అమీనా, హనుమంతు గురవయ్య, నాగేశ్వరరావు శ్రీనివాస్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యలో మండల విద్యార్థుల ప్రతిభ

*రామన్నపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*




జిల్లా కేంద్రం భువనగిరిలో ఆదివారం జరిగిన స్టాండర్డ్ షూట్టోరియ జాతీయ పోటీల్లో ఆదివారంమండల కేంద్రానికి చెందిన పలువురు విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నట్లు మండల చీఫ్ ఇన్స్పెక్టర్ అప్పం చెన్నకేశవ కోచ్ తెల్ల ప్రసాద్ లు తెలిపారు ఆదివారం జిల్లా కేంద్రంలోని గౌరీ మనోహర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన పలువురు విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నట్లు స్పారింగ విభాగంలో ఉత్తమ ప్రతిభ చాటుకున్నట్లు కోచ్ తెలిపారు

# పాలన చేతకాక కేసీఆర్ జపం చేస్తున్న మంత్రులు

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

*హుజూర్ నగర్ రూరల్16ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు పాలన చేతకాక రాష్ట్రంలో ఎక్కడ సమావేశం జరిగినమాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జపం చేస్తున్నారని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు, ఆయన ఆదివారం రాత్రి హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో మాజీ సర్పంచ్ అన్నం శిరీష కొండారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా అంబులెన్స్ సేవలు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పోరాటం వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందనిపోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు, ప్రజలకు అభివృద్ధి పథకాలు ఎలా అందించాలో కూడా అవగాహన లేని వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అడిగితే అరెస్టులు ప్రశ్నిస్తే కేసులు ఇది ముఖ్యమంత్రినమ్ముకున్న సిద్ధాంతం అని విమర్శించారు, 24 గంటలు విద్యుత్ సరఫరా చేసిన ఘనత కెసిఆర్ దేనిని అన్నారు, బీసీ కులగణనతో బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని, కులగణనతో బీసీలకు అన్యాయం జరుగుతుందని కులగానానికి వెళుతుంటే ప్రజలే వ్యతిరేకిస్తున్నారని స్వయంగా మంత్రులే చెబుతున్నారని తెలిపారు, కుల గణనలో 75 ప్రశ్నలు తో ప్రజలు విసిగి వివరాలు సేకరించేందుకు వెళ్లిన సిబ్బంది పైకి ప్రజలు కుక్కలను వదులుతున్నారని ఆరోపించారు, స్థానిక సంస్థలలో లబ్ధి పొందడానికే ప్రభుత్వం కులగణన చేపట్టిందని విమర్శించారు,రాష్ట్రంలోప్రజలందరూ మళ్లీ బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు,గతంలో సీఎం గా కేసీఆర్ ఉన్నపడు దేశం మొత్తం తెలంగాణఫ రాష్ట్రం వైపే చూసేదని అభివృద్ధి కూడా ఆ విధంగా జరిగిందని ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపాలన లో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతిన్నదని విమర్శించారు, 24 గంటలు అంబులెన్స్ సేవలు అందించే విధంగా ఏర్పాటు చేసిన కొండారెడ్డి దంపతులను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో టిఆర్ఎస్ శ్రేణులు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బి ఆర్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి, అమర్ గౌడ్, పరశురాం, నంది రెడ్డి సైదిరెడ్డి, సుబ్బిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, హరి లీల, రాజు, సుందరయ్య, మోహన్ రెడ్డి, వీరయ్య తదితర బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి

### -మున్సిపల్‌శాఖ సహాయకార్యదర్శి కిషన్‌నాయక్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని మున్సిపల్‌శాఖ సహాయ కార్యదర్శి(తెలంగాణ సెక్రటేరియట్)ధీరావత్ కిషన్‌నాయక్ అన్నారు. స్థానిక ఏడుకోట్లతండాలో తండా యూత్ అధ్వర్యంలో సాత్‌కోట్‌రామ్‌రాజ్ రేట నిర్వహించినఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు అదివారం బహుమతులు అందజేశారు. ప్రథమ-ఏడుకోట్లతండా జట్టుకు రూ.30వేలుధీరావత్ నాన్యనాయక్ జ్ఞాపకార్థం వారి కుమారులైన కిషన్‌నాయక్, జానునాయక్, విజయ్‌లు అందజేశారు.మాజీ కౌన్సిలర్ దీరావత్ రమేష్‌ద్వితీయ స్థానం పొందిన రామచంద్రగూడ జట్టుకు రూ.20వేలను సీతారామ్‌నాయక్, శ్యామ్‌కుమార్, గిరితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగాకిషన్‌నాయక్ మాట్లాడుతూ విద్యతోనే ఉత్తమ భవిష్యత్ ఉంటుందని, శారీరక, మానసిక ఉల్లాసానికి



క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బంటు శ్రీనివాస్, ఫర్వేజ్‌ఖాన్, వివిధశాఖల అధికారులు కోటానాయక్, బిక్షనాయక్, భగవాన్‌నాయక్, రాంబాబు, రవి, దేవదాస్, కళ్యాణ్, నాగేందర్, యువరాజ్, ప్రవీణ్, లాల్‌సింగ్, సైదా, వినోద్‌లున్నారు.

# నేడు కెసిఆర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

### -మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలో ఈనెల 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి,భారాస అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కెసిఆర్) జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని పట్టణ కమిటి పిలుపునిచ్చింది. ఈ మేరకు అదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కెసిఆర్ జన్మదిన సందర్భంగా పార్టీ అధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికిమాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిలు హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేయడంతో పాటు వేములపల్లి మండలం శెట్టిపాలెంలో రక్తదాన శిబిరం, వృక్షార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మిర్యాలగూడ మండలం బి.అన్నారంలో కెవిఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో అపోలో అసుపత్రిసహకారంతో మెగా ఉచిత వైద్య అరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా దామరచర్ల మండలకేంద్రంలో భారీ కేక్ కట్ చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం తదితర సేవా కార్యక్రమాలుపార్టీ అధ్వర్యంలో నిర్వహిస్తున్నందున మాజీ ప్రజానిధులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చికార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# యూనియన్ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా

### -కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ ప్రింటర్స్, డిటిపి ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా మిర్యాలగూడ పట్టణానికి చెందినక్రాంతి ప్రింటర్స్ యాజమాని కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.అదివారం స్థానికంగా యూనియన్ సర్వసభ్య సమావేశంలో అయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ అసోసియేషన్ అధ్వర్యంలో యూనియన్ ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సభ్యులు ప్రస్తావించిన పలు సమస్యల పరిష్కారానికిఅందరి సహకారంతో క

# గ్రామీణ వైద్యుల మహాసభకు తరలిరావాలి

*మాడుగులపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.*

హలో ఆర్.ఎం.పి చలో హైదరాబాద్, గ్రామీణ వైద్యుల గుర్తింపు కోసం హైదరాబాద్ లోని,ఇందిరా పార్కులో ఈ నెల 18న మంగళవారం రోజున జరిగే గ్రామీణ వైద్యుల ఆత్మ గౌరవ మహాసభకు ఉమ్మడి మండలం నుండి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో తరలి రావాలని, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు నూకపంగ శ్రీనివాస్ కోరారు,అనుభవ వైద్యుల సంఘాల సమైక్య తెలంగాణ ఆధ్వర్యంలోఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్.ఎం.పి, పిఎంపి గ్రామీణ వైద్యుల గుర్తింపు సాధనకై తలపెట్టిన మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

*రామన్నపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

మండలంలోని ఇంద్రపాలనగరంలో అంబేద్కర్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కృషి ఫలితంగా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంద్రపాలనగరం గ్రామ మాదిగ కులస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి విజయం సాధించిన మందకృష్ణ మాదిగకు, ఎస్సీ వర్గాల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన నవయుగ అంబేద్కర్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మాదిగ జాతి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివగల ముత్యాలు, నల్ల శంకరయ్య, పుట్టల రాములు, పుట్టల ముత్యాలు,పుట్టల మల్లయ్య, మంటి బిక్షమయ్య,నల్ల శ్రీరాములు, నల్ల యాదయ్య మంటి లింగస్వామి, నల్ల పరుశురాములు, నల్ల మల్లేశం నల్ల భాస్కర్,పుట్టల నరేష్ నల్ల రమేష్, బట్టు విజయకుమార్, శివగల జ్ఞానేశ్వర్, నల్ల మణి తేజ, రుద్రాల విక్కి,మంటి మహేష్, మంటి శివతేజ తదితరులు పాల్గొన్నారు.






# పోషక విలువలతో కూడిన అహారం తీసుకోవాలి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



అరోగ్య పరిరక్షణకు పోషక విలువలతో కూడిన అహారం తీసుకోవడంతో పాటు శారీరక శ్రమ అలవర్చుకోవాలనిప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ సూచించారు. జన విజ్ఞానవేదిక మిర్యాలగూడ అధ్వర్యంలోఅదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 260మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేసి మాట్లాడారు.పేద రోగులకు ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చి మందులు అందిస్తున్న దాతలు పాదూరు రామ్‌సుశీల్‌రెడ్డి, ఏచూరి మురహరిభాగ్యలక్ష్మి, సాధినేని శ్రీనివాస్‌లను అభినందించారు. ఉచిత శిబిరం కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివిప్రతినిధులు రమణారెడ్డి, సత్యనారాయణరావు, కోమలి, శోభారాణి, మహిత, నసీమా, పావని, గౌతం, శ్రీనాథ్, రంగా, కృష్ణమూర్తి,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# -పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సైదానాయక్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని, ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్నస్కాలర్‌షిప్‌లు, ఫీజురీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కుర్రా సైదానాయక్ అన్నారు.అదివారం మండల కమిటి అధ్వర్యంలో నిర్వహించిన మండల మహాసభలో అయన మాట్లాడుతూ పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని,పెండింగ్‌లో స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈనెల 19,20 తేదీల్లో నల్లగొండలో నిర్వహిస్తున్న మహాసభకు ఎస్ఎఫ్ఐ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్‌నాయక్, నాయకులు జగన్, మనీ, తరుణ్‌కుమార్, ఈశ్వర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న తోటి స్నేహితులు

*బీబీనగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని జైనపల్లి గ్రామానికి చెందిన మోతె నరేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న తనతో పాటు చదువుకున్న నరేష్ క్లాస్ మెట్స్ మానవతా దృక ్పథంతో ఆలోచించి ఆదివారం మోతె నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం తోపాటు,50 కేజీల బియ్యం,నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సోం పెంటేష్, తంతరపల్లి భాస్కర్,గూడూరు మల్లరెడ్డి,మొరిగాడి సురేష్,జింక భాస్కర్,నర్సింహ చారి,బత్తుల జంగయ్య,సల్ల నరేష్,పొట్ట నాగరాజు,నక్కిర్తి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపిస్తే నిరంతరం టీచర్ల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆదివారం రోజు హుజూర్ నగర్ పట్టణంలో టీచర్స్ యూనియన్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల పరిరక్షణ, ఉపాధ్యా యుల హక్కులను కాపాడేందు కు మరోసారి బరిలో నిలుచున్నా నని తెలిపారు. గత 30 సంవత్స రాలుగా ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదించి అనేక సమస్యలు పరిష్కరించి సాధించానని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్గ వ్యవ హరించి సకల జనుల సమ్మె లో పాల్గొన్న ఉపాధ్యాయులకు అప్పటి ముఖ్యమంత్రి ని ఒప్పించి ఆన్ డ్యూటీ సౌక ర్యం కల్పించానని పేర్కొ న్నారు. రెండుసార్లు ప్రభుత్వం తో చర్చించి ముఖ్య మంత్రి గారిని మెప్పించి ఉపాధ్యాయ వర్గానికి మెరుగైన పిఆర్సి ఇప్పించడంలో కీలక భూమిక పోషించానని, గత ఆరు సంవత్సరాల క్రితమే పండి ట్ పీఈటీల అప్గ్రేడేషన్ జీవోలు సాధించానని కొంతమంది సంఘ బాధ్యులు జీర్ణించుకోలేక కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని కోర్టు కేసు వేకెట్ చేయించి పండిత్, పి ఈ టి లకు పదోన్నతులు కల్పించ డంలో నా వంతు పాత్ర పోషించా నని పేర్కొన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల లో పనిచేయు మహిళా సి ఆర్ టి లకు 12 నెలల వేతనాలు , ప్రసూతి సెలవులు కేంద్రమంత్రి జగదేకర్ ని ఒప్పించి ఇప్పించా నని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కు ప్రాతినిధ్యం చేసి 30 కాంట్రాక్టు ఉద్యోగులకు ఫిట్మెంట్ ఇప్పిం చానని,ఈ మధ్య కాలంలో సమ గ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు , చైల్డ్ కేర్ లివ్, ఆర్థికేతర అంశాలు ముఖ్య మంత్రి గారికి ప్రాతినిధ్యం చేసి ఒప్పించానని త్వరలో ఉత్త ర్వులు ఇప్పిస్తానని తెలిపారు. బహుజన ఉపాధ్యాయులు బలపరిచిన ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో ప్రచారంలో ముందుకు పోతున్నానని తెలిపారు. శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన తదుపరి సర్వీస్ రూల్స్ ల సాధన, మెరుగై న పిఆర్సి ఇప్పించడం కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మిని మం టైం స్కేల్ ఇప్పించడం వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పెండిం గ్ డిఏలు, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయించుటకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

## తిరుపమ్మకుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్నగర్ రూరల్, ఫిబ్రవరి16, (ప్రభాతవార్త):



హుజూర్ నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన పోతుల సైదులు మునగాల మండలం తురకగూడెంపంచాయితీకార్యదర్శి మాతృమూర్తి పోతుల తిరపమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా ఆదివారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కుటుంబ సభ్యులను పరామర్శించారు,ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరే లా భగవంతుణ్ణి వారి కుటుంబాని కి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. నివాళులు అర్పించిన వారిలో చక్కెర వీరారెడ్డి, భూషిపల్లి మల్లారెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, రేగళ్ల వంశీ,పోతుల మట్టయ్య తదితరులు ఉన్నారు

## అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నేరేడుచర్ల ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల లోని రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాల్లో ఆదివారం స్థానిక క్రాంతి హై స్కూల్ లో 20052006 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు, ఈ సందర్భంగా విద్యను అభ్యసించిన నాటి తీపి గుర్తులను ఒకరినొకరు గుర్తు చేసుకున్నారు, విద్యార్థి సమయంలో చేసిన చిలిపి పనులను విద్యార్థి ఉపాధ్యాయుల ఆత్మీయ అనుబంధాన్ని సమ్మేళనంలో చర్చించుకుంటూ మైమరిచిపోయారు, ఆటపాటలతో పాఠశాల జీవితాన్ని మరొకసారి గుర్తు చేసుకున్నారు, అనంతరం అప్పటి ఉపాధ్యాయులను పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ



సమ్మేళనంలో విజయలక్ష్మి, స్పందన ,కార్తిక్, బాలాజీ, శ్రవణ్, తిక్కల శ్రీకాంత్ ,రవి, మస్తాన్, అమర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## నేడుకేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమప్పలో ప్రత్యేక పూజలు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త

బి ఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండలంలోని చారిత్రాత్మక సోమప్ప సోమేశ్వర ఆలయంలో ఈనెల 17న సోమవారంఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు ఆదివారం తెలిపారు. సోమప్పలో పూజల అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు నేరేడుచర్ల లోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా కేక్ కటింగ్ ఉంటుందని, బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీలు, జెడ్ పి టీసీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, బూత్ కమిటీల సభ్యులు, సోషల్ మీడియా సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## యువత క్రీడల్లో రాణించాలి

చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 16:

యువత క్రీడల్లో రాణించాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు..ఆదివారం మండలంలోని నెమలిపురి (పులిచింతలకాలనీ) గ్రామంలో నిర్వహించినటువంటి క్రికెట్ నెమలిపురి ప్రీమియర్ లీగ్ లో గెలుపొందినటువంటి క్రీడాకారులకు ట్రోఫీని అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. బహుమతుల అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యంగా ఉంటారని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని రెండింటిని సమానంగా స్వీకరించాలని సూచించారు.. క్రీడాకారులకు మా సహకారం తప్పక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురవయ్య, నెమలిపురి గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి

గరిడేపల్లి ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త :



రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయవద్దని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లోని ఎమ్మెస్ భవన్లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల పాలకవర్గం ఏడాది దాటుతున్న ఎన్నికలు నిర్వహించకపోవడం సరైంది కాదన్నారు. గ్రామాల్లో పాలకవర్గాలు లేకపోవడంతో ఎక్కడి వేసిన గొంగళి అక్కడనే ఉన్నట్లు సమస్యలు ఉన్నాయని పట్టించుకునే నాధుడే కరువయ్యారని అన్నారు. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక అధికారుల పాలనను రద్దుచేసి స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కోరారు. రానున్న వేసవికాలంలో గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేకుండా నీటి ఎద్దడిని ఎలా నివారిస్తారని ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాలని కోరారు. ప్రత్యేక అధికారుల పాలనలో రాష్ట్రం కుంటుపడే విధంగా తయారైందని తెలిపారు. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించకుండా వెంటనే అ ఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సుదీర్ఘంగా చర్చించి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హామీలన్నీ అమలు చేసి పేద, బలహీన, మధ్య తరగతి వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పేదలపై కపట ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజల పై తీవ్ర ప్రభావం చూపించే విధంగా ఉందన్నారు. సామాన్య ప్రజానీకంపై అనేక రకాలైన టాక్సు వేసి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కి వ్యతిరేకంగా ఈనెల 18 19వ తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమాలలో వామపక్ష పార్టీలే కాకుండా వామపక్ష భావజాలం ఉన్నవారు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, మండల కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, మండల కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య, బి శ్రీనివాస్, జుట్టుకొండ మట్టయ్య, ఎల్లావుల నారాయణ, ఆకుల అరవింద్, పెద్దపోలు వెంకయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు

ఆలేరు ,ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త

ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సమగ్ర కుటుంబ సర్వేలో ఎవరైతే వారి వివరాలు నమోదు చేసుకొనలేదు వారికి ప్రభుత్వం వారు మరో అవకాశం కల్పించిందని అన్నారు కుటుంబ సర్వేలో ఎవరైతే వివరాలు నమోదు చేసుకోలేదు వారు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రం నందు ఫిబ్రవరి 16 నుండి 28 వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వారి వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు

# కంచల మైసమ్మ దేవి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు

*బీబీనగర్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):*





మండలంలోని నెమరగొముల సమీపంలో గల మీది తండా పరిధిలోని శ్రీ కంచల మైసమ్మ 13వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం కంచల మైసమ్మ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. వందల సంవత్సరాల క్రితం వెలిసిన అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం శాశ్వత ధర్మకర్తలు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. ఆదివారం కంచల మైసమ్మ అమ్మవారికి మీది తండ తో పాటు నెమరగొముల గ్రామ ప్రజలు, భక్తులు అమ్మవారికి బోనాలతో ఊరేగింపుగా వెళ్లి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హోటల్ శ్యామ్ గౌడ్, శాశ్వత ధర్మకర్త పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి లు గోలి నరేందర్ రెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుభాష్ రెడ్డి పంజాల శ్రీను గౌడ్, సురేష్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ ధీరావత్ వెంకటేష్ నాయక్ వైస్ చైర్మన్ రమావత్ కిషన్ నాయక్, సంకూరి బాలయ్య సుంకరి యాదిరెడ్డి ఆముదాల చంద్రయ్య, కురిమిండ్ల కృష్ణారెడ్డి, ఆముదాల పాండు గౌడ్, ఆముదాల రవికుమార్ గౌడ్, వంగూరి జంగయ్య యాదవ్, కొలిచెల్మే బాలరాజు, వంగూరి శివకుమార్, మెట్టు శ్రీకాంత్, చందర్ నాయక్, సురేష్, పరమేష్, జగన్, భత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

*భువనగిరి ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):*

ంంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు ఒరిగేదేమీ లేదని, తెలంగాణకు తీవ్ర నిర్లక్ష్యం చూపిందని, కేంద్ర బడ్జెట్ బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 18వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే వామపక్ష నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు లు అన్నారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ విభజన హామీలను విస్మరించి సమగ్రాభివృద్ధి కోసం తగిన నిధులు కేటాయించడంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ లో కూడా మొండి చేయి చూపిందని అన్నారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా పదివేల కోట్లు తగ్గించారని, ఎరువుల సబ్సిడీకి 11 వేలకోట్లు తగ్గించారని, కార్మికుల కనీస వేతనం 26, రూపాయల పెంపు విషయం ఎక్కడ ప్రస్తావించలేదన్నా రు. బలహీనవర్గాలు అయినా దళిత, గిరిజనులకు బడ్జెట్ కేటాయింపులో నిరాశ మిగిలిందన్నా రు. దళితులకు బడ్జెట్ లో 16 శాతం కేటాయించవలసి ఉండగా కేవలం 5 శాతం మాత్రమే కేటాయించిందని, గిరిజనులకు 7 శాతం కేటాయించవలసి ఉండగా కేవలం రెండు శాతం మాత్రమే కేటాయించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎంతో ప్రాధాన్యత కలిగిన మూసి పునర్జీవానికి నిధుల కేటాయింపు ఊసే లేదని, బిజెపి దాని మిత్ర రాష్ట్రాలను ఒక తీరుగా, ప్రతిపక్ష రాష్ట్రాలను ఒక తీరుగా చూడడం మోడీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఇది కేవలం సంపన్నుల బడ్జెట్ గానే ఉన్నదే తప్ప సామాన్యులకు ఈ బడ్జెట్ కేటాయింపులో ఒరిగింది ఏమీ లేదన్నారు. జిల్లాలో ట్రిబుల్ ఆర్, బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్, మూసి ప్రక్షాళన కోసం ఈ బడ్జెట్లో ప్రస్తావించలేక పోయిందని అన్నారు, ఈ తరుణంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల18వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగు వామపక్ష నిరసన కార్యక్రమంను జయప్రదం చేయాలని ప్రజల కు పిలుపునిచ్చారు

# శివాలయం పునర్నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):*



మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలోని శివాలయం పునర్నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి1,50,000, మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి 100,116 ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి లను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం సహాయాన్ని అర్థించగా వెంటనే స్పందించిన గోలి పింగల్ రెడ్డి, బొక్క జైపాల్ రెడ్డి లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్, బీబీనగర్ మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్, మాజీ సర్పంచ్ గన్నేబోయిన సత్యనారాయణ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, మక్తల శ్రీశైలం గౌడ్, పంజాల రామారావు గౌడ్, అల్వాల కాటమయ్య గౌడ్, గడ్డం రవి, ఎలిమినేటి శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి హార్దిక సహాయం

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):*



తమతో బాల్యంలో చదివిన స్నేహితుడు తండ్రిని కోల్పోయి కష్టాల్లో ఉన్న చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా ఉండాలని తలిచి చిరు సహాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన కొమ్ము నరేష్ తండ్రి నర్సయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు (20082009) 10వ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి అప్పటి ప్రధానోపాధ్యాయులు వెంకన్న స్ఫూర్తితో వారి కుటుంబాని పరామర్శించి రూ.14050 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిత్రుని కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ చిన్నప్పటి నుండి మాతో కలిసి చదువుకున్న మిత్రుడు చిన్న వయసులో తండ్రిని కోల్పోవడం బాధాకరమని కష్టాల్లో ఉన్న స్నేహితుని కుటుంబానికి అన్నివిధలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నర్సింలు, హెచ్ ఎల్లయ్య, నర్సింలు, కనకరెడ్డి, నర్సింహారెడ్డి, చారి, పెద్ది శ్రీనివాస్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి వార్త



# బీసీలకు 42 రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి

*మోత్కూర్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



కులగనన ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గుండు వెంకట్ నర్సు ప్రభుత్వ డిమాండ్ చేశారు ఆదివారం ఆయన మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, అసెంబ్లీలో తీర్మాణం చేసి, కేంద్రంపై వత్తిడి తెస్తామని చెప్పడంతో ఉపయోగం లేదని, బిల్లు పెట్టి చట్టం చేయడం ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసమే కుల గణన వ్యతిరేకిస్తున్నాయని, బీసీ కులాల ఆణగారిన అనేక సమాచార జాతులు ఇప్పటికి లెక్కల్లో లేవని, వెనకబడిన బీసీ సామాజిక వర్గాలకు అన్యాయం చేస్తున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే నని విమర్శించ్చారు. రాజ్యాగం ప్రకారం జనగణన, కులగణన చేపట్టవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ, బీసీల గురించి ఇక్కడ బీజేపీ నాయకులు మొసలి కన్నీరు కార్చడం కంటే, బీసీలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్రమోడీని ఒప్పించి దేశ వ్యాప్తంగా కులగణన చెప్పట్టేలా చెయ్యాలని కోరారు

# మానవత్వం చాటుకున్న ఎగమాటి రాంరెడ్డి

## ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటున్న ఎగమాట

*మోత్కూర్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



ఇటీవల షిరిడి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా కొండగడప గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన కుటుంబానికి ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రామిరెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు అనంతరం ఎగమాటి రామిరెడ్డి మాట్లాడుతూఇటీవల శిరిడీ దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 4 గురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. ఈ విషాదకర ఘటన పట్ల ప్రముఖ వ్యాపారవేత్త ఎగమటి రాంరెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులను స్వయంగా కలుసుకుని, వారిని ఓదార్చి, అవసరమైన అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తిఆయనతో పాటు ఈ కార్యక్రమంలో తిలీది డైరెక్టర్ లీదీ. సమీర్, కస్తూరి వీరస్వామి, ఎర్రబెల్లి యాదయ్య, కెమిడి సైదులు, కారుపోతుల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి, గాధగాని శ్రీను, అలకుంట్ల నర్సింహ, అలకుంట్ల శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా“ ఆల్ఫా“ వార్షికోత్సవ వేడుకలు

**ఆహుతులను అలరించిన నృత్య ప్రదర్శనలు**






త్రిపురారం.ప్రభాతవార్త:

పేద, మధ్యతరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో ఉన్నత విద్యా ప్రమాణాలతో నాణ్యమైన, మెరుగైన విద్యను అందించేందుకు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన “ “ఆల్ఫా“ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల నేటి పోటీ ప్రపంచవిద్యా ప్రమాణాలకు ఆదర్శం. ఉన్నత విద్యావంతులై, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్ని వదులుకొని ఉన్నతాశయాలతో స్వయం ఉపాధి మాత్రమే కాకుండా పదుగు రికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సలీం సార్ ఫాతి మున్నీసా బేగం ల ఆధ్వర్యంలో కార్పొరేట్ స్థాయికి తగ్గకుండా నెలకొల్పిన“ ఆల్ఫా“ 27వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి విద్యాభిమానులు, శ్రేయోభిలాషులు ఆహుతుల సమక్షంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండగగా జరిగింది. ఈ వేడుకలను తహసిల్దార్ గాజుల ప్రమీల, మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక తను వినియోగించుకుని డిజిటల్ విద్యాభో దన ద్వారా నేటి ప్రపంచ పోటీ తత్వానికి అనుగుణంగా విద్యార్థులను విద్యతోపాటు శాస్త్ర, సాంకేతిక రంగాలలో నూతన ఆవిష్కరణలకు నెలవుగా మలిచిన విద్యాసంస్థ “ఆల్ఫా“ అన్నారు. విద్యార్థుల వ్యక్తిగత పర్యవేక్షణ, వారి విద్యాభివృద్ధిని కాంక్షించే సలీం సార్ పర్యవేక్షణలో వికసిల్లిన మానసిక వికాసం కలిగిన సు శిక్షితులైన ఉపాధ్యాయుల ప్రేమానురాగాలతో అందించే విద్యాబోధన పలు వు రికి ఆదర్శమ న్నారు. పాఠశాల ఆవిర్భావం నుండి పదవ తరగతి ఫలితాల్లో ఆత్యుత్తమ ప్రతిభ కనపర్చడంతోపాటు, ప్రతిభా పరీక్షలు, చదరంగం, కరాటే, జూడో తదితర విభాగాల్లో విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీసి వారి మానసిక వికాసానికి దోహదపడే పలు కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో వారికున్న అభిరుచులను గుర్తించి వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించి పత కాల పంట పండించిన “ఆల్ఫా “సేవలను పలువురు హర్షించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు ఆకర్షణీ మైనా వేషధారణలతో చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ వద్దు అని నిరసన తెలుపుతున్న వ్యాపారస్తులు

*తిరుమలగిరి ఫిబ్రవరి 16 ప్రభతవార్త.*



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సూర్యాపే ట జనగాం జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ ఆదివారం వ్యాపారులు పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడుతూ సూర్యాపే ట జనగామ జాతీయ రహదారిపై వలికొండ తొర్రూర్ వెళ్లే రహదారి పైన ఫ్లై ఓవర్ నిర్మించినట్లయితే తిరుమలగిరి పాత గ్రామానికి తెలంగాణ చౌరస్తాకు గోడ కట్టినట్టుగా ఫ్లై ఓవర్ అడ్డుగా ఉంటుందని చెప్పారు. తెలంగాణ చౌరస్తాలో రోడ్డుకి ఇరు ప్రక్కల షాపులు పెట్టుకొని చిరు వ్యాపారులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఫ్లై ఓవర్ వలన వ్యాప్నార దెబ్బతిని ఎంతో మంది చిరు వ్యాపారులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, మాజీ కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, సిపిఎం నాయకులు కడెం లింగయ్య, కందుకూరి ప్రవీణ్, గుండ భాస్కర్ గజ్జల శేఖర్ రామచంద్రన్ గౌడ్ కృష్ణ అయిత శ్రీనివాస్ మల్లేష్ వ్యా,పారులు పాల్గొన్నారు.

# పిల్లల చదువులు బాధ్యతలు తీసుకున్న ప్రభుత్వ విప్

*రాజాపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



రాజపేట మండలం నమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు,గీత కార్మికుడు పాల సిద్ధులు తాటిచెట్టు పై నుండి జారిపడి మృతి చెందగా ఆదివారం మృతదేహానికి ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈయన వెంట ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, నమిల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, నమిల ప్రజలు నాయకులు రాజపేట మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# లంచాలు తీసుకున్నట్లు చెప్పకనే చెప్పిన తహసిల్దార్

**కలెక్టర్ విచారణ చేసి దామోదర్ ను సస్పెండ్ చేయాలి**

**టిఆర్ఎస్ రాజపేట మండలం పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**

*రాజపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవా*

రాజపేట తహసిల్దార్ దామోదర్ లంచాలు తీసుకున్నట్లు చెప్పకనే చెప్పారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మండల ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన తహసీల్దార్ విచ్చల విడిగా అవినీతికి పాల్పడినట్లు ఈనెల 9వ తేదీన సైబర్ క్రైమ్ పోలీసులను కొడుకు రాహుల్ ఆశ్రయించడంతో రుజువైందని ఆరోపించారు. ఎలాంటి తప్పు చేయని తహసిల్దార్ ఫేక్ ఫోన్ కాల్స్ తో డబ్బులు సమర్పించుకోవడం రిటైర్మెంట్ దగ్గరలో ఉందని తన కుమారుడు రాహుల్ తనకు తెలియకుండా నకిలీ ఏసీబీ అధికారులకు ఎందుకు భయపడ్డారని ప్రశ్నించారు. రాజాపేట తహసిల్దార్ దామోదర్ నిర్వాకం జిల్లాకే మాయని మచ్చగా మారిందని, అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా కలెక్టర్ ఈ విషయంపై వెంటనే స్పందించాలన్నారు. ప్రజల నుండి రైతుల నుండి తహసిల్దార్ తీసుకున్న లంచాల డబ్బులను రికవరీ చేసి తిరిగి వారికి ఇవ్వాలని తిరుమలేష్ డిమాండ్ చేశారు. రాజాపేట మండలం టిఆర్ఎస్ పార్టీ ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు.

## సూర్యాపేట వార్త

# శ్రీ కంఠమహేశ్వరుని కి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు (అనంతారం)లో శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంభ దేవి కళ్యాణమహోత్సవానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ దేవతలను పత్తి సోదరులతో పూజించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అడిషనల్ కమీషనర్ కొంపెల్లి నర్సింహులు గౌడ్ సామ అభిషేక్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్ శాగంటి రాములు సంఘం సభ్యులు జెరిపోతుల బాబు గౌడ్ కొంపెల్లి రాములు మాద వెంకన్న గౌడ సంఘ నాయకులు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన గీత కార్మికుని కుటుంబానికి కల్లూరి సాయం

*రాజాపేట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



..రాజపేట మండలం నెమిల గ్రామానికి చెందిన గీత కార్మికుడు పాల సిద్దులు ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుండి కిందపడి మరణించగా, విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి ఆదివారం మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, నమిల గ్రామ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

*ఆలేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన వస్పరి అలివేలు సిద్దులు, కుమారుడు రమేష్ ఆలేరు పట్టణం లక్ష్మీ గార్డెన్ లో జరిగిన వివాహం కు ఆలేరు మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గ్రామ మాజి సర్పంచ్ వస్పరి ధనలక్ష్మి, విష్ణు, వస్పరి శ్రీనివాస్, సిద్దులు, నవీన్, బన్నీ, ప్రవీణ్, కరుణాకర్, మంగ శ్రీను, బండి శ్రీను, నాకిర్త సిద్దులు,గౌర బాబు, సత్యనారాయణ, జుకంటి బీరయ్య, సందీప్, పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు అధిక ప్రాధాన్యత

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. మహేశ్వరంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి యువ క్రాంతి బుణ్యాధి శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన తర్వాత ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసిన యువజన కాంగ్రెస్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్‌రెడ్డి, మునుగోడు అధ్యక్షులు రామకృష్ణ యాదవ్, నకిరేకల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రఘుమారెడ్డి, దేవరకొండ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, నాగార్జున సాగర్ అధ్యక్షులు మల్‌రెడ్డి భానుచందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# మున్సిపల్ మాజీ కౌన్సిలర్లకు ఘన సత్కారం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలో మార్నింగ్ వాకింగ్ బ్యాచ్‌కు చెందిన పలువురు నాయకులు ఇటీవల పదవీ కాలం ముగిసిన చౌటుప్పల్ మున్సిపాలిటీలో వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహించిన బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లుగా పనిచేసిన గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, తాడూరి శిరీష పరమేష్‌లను మార్నింగ్ వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వెల్డురి జంగయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. గత 20 సం.రాలుగా మార్నింగ్ వాకింగ్ టీంలో సభ్యులుగా ఉంటూ ప్రజా సేవలో పునీతులై ఐదేళ్ల పాటు సేవలు అందించిన సందర్భంగా వారికి మార్నింగ్ వాకింగ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉస్కాగుల వెంకటేశం, శ్రీశైలం, పొట్ట ప్రవీణ్, చింతల తిరుమల్‌రెడ్డి, జటింగి రాజు, రవి, కాసర్ల సత్యవర్ధన్‌రెడ్డి, బండి వెంకటరెడ్డి, దుబ్బాక ఆకాష్‌రెడ్డి, మొగుదాల రాకేష్, కళ్లెం నాగరాజు, పాక చిరంజీవి, బోస్ సుల్తాన్ తదితరులున్నారు.

# ఘనంగా సంకష్ట హర గణపతి హోమములు



**మేళ్లచెరువు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో ఆదివారం సంకష్ట హర చతుర్థి ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా గణపతి హోమములు, వివిధ పుష్పమాలలతో అలంకరణ, పంచామృత అభిషేకములు, అర్చనలు, హారతులు, పూర్ణాహుతి, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాకరాధాకృష్ణశర్మ, శివమ్మవర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవశివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రామాలయంలో కన్నుల పండుగగా పవలింపు సేవ

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం పవలింపు సేవ కన్నుల పండుగగా జరిగింది. దేవాలయంలో రైతు మహిళ భక్తులచే నిర్మించబడిన అద్దాల మండపంలో ఆదివారం ఈ సేవ కార్యక్రమం నిర్వహించారు సీతారామచంద్రస్వామివారిని ఊయలపై వేంచేసి షోడశ ఉపచార పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. సప్తస్వర శ్రీనివాస భజన మండలి కళాకారులు ఎం.దామోదరాచార్యులు, కంబాల శ్రీనివాస్, వెంకటరామయ్యలు పాడిన సాంప్రదాయ కీర్తనలు శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశాయి. ముఖ్యంగా గంధము పూయరుగా, కృష్ణమ్మ గోపాల బాల కీర్తనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అద్దాల మండపాన్ని పూలతో, పట్టు వస్త్రాలతో చక్కగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు, భాస్కరాచార్యులు,నరసింహాచార్యులు, ఈశ్వరచారి, కోటా సూర్య ప్రకాష్ రావు, గుండా రమేష్, అశోక్ మహిళలు పిచ్చమ్మ, భారతమ్మ, వంకాయల పద్మ, వెన్న పద్మ తదితర భక్త బృందం పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరి పాలన దినోత్సవం



**,ఎమ్ఈఓ వెంకటమ్మ.**

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.**

దేశ భవిష్యత్తు తరగతి నుండే మొదలు అవుతుందని పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, మండల విద్యాధికారిని వెంకటమ్మ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉన్న ఊరుకు, దేశానికి మంచి పేరు తెస్తూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. చదువు తో సమాజానికి తద్వారా దేశానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీలత,వినోద, నాగేశ్వరావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాములు, శోభారాణి ,ఇస్మాయిల్ ,భార్గవతి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 20 న చలో విద్యుత్ సౌధ కార్యక్రమం జయప్రదం చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

ఫిబ్రవరి 20 న టీవీఏసి జేఏసీ తరపున తెలంగాణ విద్యుత్ సంస్థల్లోని ఆర్టిజన్ కన్వెన్షన్ చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లు కోరారు. ఆదివారం హుజూర్ నగర్ డి ఈ కార్యాలయంలో చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వెంకట నారాయణ, జిల్లా అధ్యక్షుడు సిహెచ్ నాగేశ్వర రావు, జిల్లా కన్వీనర్ కొండా నగలుడు జిల్లా ఉపాధ్యక్షుడు సత్యబాబు హుజూర్ నగర్ డివిజన్ చైర్మన్ వెంకట నరసింహాచార్యులు, వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు సిహెచ్ రామచంద్రు, మఠంపల్లి సెక్షన్ లీడర్ షణ్ముఖచారి, హుజూర్ నగర్ సెక్షన్ లీడర్ రామకృష్ణ భూపాల్ రెడ్డి, కృష్ణా రెడ్డి, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఇతర ఆర్టిజన్లు కార్యక్రమంలో పాల్గొన్నారు



# చౌటుప్పల్ మండల క్రికెట్ క్లబ్ అధ్యక్షునిగా వేణు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండల క్రికెట్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్రీడాకారులందరు సమావేశమై గుండెబోయిన వేణు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత రెండేళ్లుగా జొర్రిగల జ్ఞానేశ్వర్ పదవిలో కొనసాగారు. నూతన కమిటీ అధ్యక్షునిగా తనను ఎన్నుకునేందుకు సహకరించిన బాబా షరీఫ్, బొబ్బిళ్ల మురళి, సుర్వి నర్సింహ, జ్ఞానేశ్వర్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బాలరాజు, నాగేష్, సాయిరాం, తదితరులున్నారు.

# కోళ్లు,పక్షులు చనిపోతే సమాచారం ఇవ్వండి

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.**



ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి పై సమాచార,సామాజిక మాధ్యమాలలో విస్తృత ప్రచారం జరుగుతున్నందున ప్రజలు అవగాహనతో, అప్రమత్తతో వ్యవహరించాలని, మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ పశువైద్య, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు చుట్టుపక్కల ఎక్కడైనా విపరీతంగా కోళ్లు,పక్షులు చనిపోయినట్లయితే, తమ శాఖ నూతనంగా ఏర్పాటుచేసిన 9100797300 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలన్నారు.

## దళిత విద్యార్థి చేతులు నరికేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

ఎగడపల్లి,ప్రభాతవార్త

దళిత విద్యార్థి చేతులు నరికేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పెగడపల్లి లో నాయకులు మాట్లాడుతూ తమిళనాడులోని శివగంగ జిల్లాలో బుల్లెట్ బండి నడిపాడని దళితవర్గానికి చెందిన అయ్యస్వామి అనే డిగ్రీ విద్యార్థిని అదే ప్రభుత్వ కళాశాలకు సంబంధించిన అగ్రవర్ణాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అయ్యస్వామివి రెండు చేతులు నరికి వేసిన నిందితులు ముగ్గురిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ




సమావేశంలో డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్,ఎమ్మార్పిస్ సీనియర్ నాయకులు దీకొండ మహేందర్, శ్రీరాం అంజయ్య,డి.హెచ్.పి.ఎస్ మండల అధ్యక్షులు బొమ్మేన పురుషోత్తం,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాలే అంజయ్య,బీసీ నాయకులు బొడ్డు రమేష్, తడగొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేసిన అధికారులు

ఎండపల్లి ప్రభాతవా



రైతులకు కెనాల్ నీటిని విడుదల చేయాలి అనే శీర్షికన ప్రచురితమైన వార్త కథనానికి రైతుల కోరిక మేరకు స్పందించిన ఉన్నతాధికారులు రంగదాముని పల్లి రిజర్వాయర్ నుండి డి 83/ఎ కెనాల్ ద్వారా నీటిని ఎస్సారెస్పీ అధికారులు విడుదల చేశారు, రిజర్వాయర్ లో ఉన్న 12 అడుగుల నీరు ఉందని పూర్తిగా చివరి ఆయకట్టుకు అందే విధంగా అధికారులు చూడాలని చర్లపల్లి గ్రామంలో ఇప్పటికే పంటలకు నీరు సరిగా అందకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని ఎండపల్లి అంబారిపేట కొండాపూర్ గుల్లకోట



పంట పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతుల పంట పొలాల చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని బిజెపి నాయకులు సిగిరి ఆనంద్ పేర్కొన్నారు, కాగా నీటిని విడుదల చేయాలని ప్రజా ప్రతినిధులు,నాయకులు, రైతులు కోరగా ఉన్నతాధికారుల సూచన మేరకు ఎస్సారెస్పీ వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం, ప్రజా ప్రతినిధులు రైతుల సమక్షంలో గేర్ బాక్స్ మరమ్మతులు చేసి నీటి విడుదల చేయడం జరిగింది, నీటి విడుదల పట్ల ప్రజాప్రతినిధులు,చర్లపల్లి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు జెల్లా శ్రీనివాస్, లక్ష్మీపూర్ తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు ,కాంగ్రెస్ నాయకులు, మాదాసు గంగాధర్, ఆదే మల్లయ్య, సిగిరి మహేష్ ,గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

## గణపతి ఆలయంలో అభిషేకం.

ధర్మపురి ప్రభాతవార్త.



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయ సమైన గణపతి దేవాల శనివారం అర్చకులు, వేద పండితులు అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి గణపతి ఉపనిషత్తులతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య
### శుక్రవారం తల్లి మృతి
### నేడు పిల్లలు మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం కంబాల హారిక (30) , తన పిల్లలు కృష్ణంత్(10), మా యాంత (8)లకు విషమిచ్చి, తాను విషం తీసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి హారిక శుక్రవారం మృతిచెందగా పిల్లలు ఇద్దరు ఆదివారము ఉదయం చికిత్స



పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పెగడపల్లి ఎస్సై రవి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం హారిక భర్త కంబాల తిరుపతి గత సంవత్సరం నుండి ఒక అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని ఆమెను వివా హం చేసుకుంటానని, వరకట్నం తీసుకురమ్మని వేధించడంతో జీవితంపై విరక్తి చెంది తమ ఇద్దరు పిల్లలతో కలిసి గురువారం సాయంత్రం గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ హారిక శుక్రవారం మృతి చెందగా, ఇద్దరు పిల్లలు ఆదివారం ఉదయం మృతి చెందారు. పిల్లలను మృతదేహాలు పోస్టుమార్టం నిర్వహించి మద్దులపల్లి గ్రామంలోకి తీసుకురావడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. హారిక తల్లిదండ్రులు, బంధుమిత్రులు హారిక భర్త తిరుపతిని మాకు అప్పగించాలని ఆందోళన చేశారు. అక్కడికి మల్యాల సిఐ రవి చేరుకుని తిరుపతిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ చేరుకొని హారిక కుటుంబ సభ్యులను ఓదార్చారు. చట్టం తన పని తను చేసుకుంటుందని, నిందితులు ఎవరైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.1994 95 పదవతరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు 30 ఏళ్లు పూర్తి కావడంతో ఆత్మీయ సమ్మేళనాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు గురువులకు పూలు చల్లుతూ పూర్వ విద్యార్థులంతా స్వాగతం పలికారు.వృత్తి, వ్యాపార,వివాహ రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకొవటంతో ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బాగోగులు తెలుసుకొని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు చాలా ఏళ్ల తర్వాత కలిసిన వారంతా ఆనందంగా ,ఉత్సాహంగా గడిపారు.వివిధ స్థాయి వివిధ రంగాలలో స్థిరపడినవారు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని అన్నారు ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ వల్లే ఇంతటి స్థాయిలో ఉన్నామని పూర్వ విద్యార్థులు అన్నారు.అనంతరం ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం,సురేందర్ రెడ్డి,జితేందర్ రావు,శ్రీహరి,ఖదీర్ లను పూలదండలు వేసి శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మునిసిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు

ఆలేరు ,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సమగ్ర కుటుంబ సర్వేలో ఎవరైతే వారి వివరాలు నమోదు చేసుకొనలేదు వారికి ప్రభుత్వం వారు మరో అవకాశం కల్పించిందని అన్నారు కుటుంబ సర్వేలో ఎవరైతే వివరాలు 16 నుండి 28 వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వారి వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు

## మధ్యప్రదేశ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురి మహిళ మృతి.

ధర్మపురి ప్రభాతవార్త.



కుంభమేళా కోసం బంధువులతో కలిసి వెళ్లిన వెంగల ప్రమీల (56) అనే మహిళ తిరుగు ప్రయాణంలో మధ్యప్రదేశ్ లోని రేవా ప్రాంతంలో రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి. ధర్మపురికి చెందిన ప్రమీల ఐదు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి ప్రైవేట్ వాహనంలో కుంభమేళా దర్శనం కోసం ఉత్తర ప్రదేశ్ కు వెళ్లారు. కార్యక్రమాలు ముగించుకొని గురువారం తిరుగు ప్రయాణంలో తాము వస్తున్న కారు ప్రమాదానికి గురికావడంతో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ శనివారం మరణించింది. తన భర్త ఇటీవలే గుండెపోటుతో మరణిండంతో స్థానిక గోదావరి తీరాన కొబ్బరికాయలు విక్రయిస్తూ జీవనం సాగించింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆడ్లూరీ,

ఎండపల్లి, ప్రభాతవార్త,

మండలంలోని గొడిసెలపేట్ గ్రామంలో పలు మృతుల కుటుంబాలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు,వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## శంభునిపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

.కమలాపూర్: ప్రభాతవార్త.

శంభునిపల్లి గ్రామంలో విషాద రహదారి ప్రమాదం జరిగింది, ఫలితంగా ఒక వ్యక్తి మరణించారు. ఆదివారం రాత్రి భావ్ పేట గ్రామానికి చెందిన సబ్బు మధుకర్ తన వాహనంపై నుండి అదుపుతప్పిన ప్రమాదంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.



# మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*గుండాల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*






జన్మనిచ్చిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేద ప్రజలకు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమని ప్రభుత్వ విప్ ,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిర్వాహకులను అభినందించారు. ఆదివారం మండలంలోని గంగాపురం గ్రామంలో మదాడి కుటుంబం ,శంకర్ నేత్రాలయ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు కంటి సమస్యలను పరిష్కరించేందుకు మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడానికి నిర్వాహకులు ముందుకు రావడం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా కంటి అద్దాలను , మందులను రోగులకు అందజేశారు. ఈ మెగా కంటి వైద్య శిబిరం ఈనెల 23 వరకు నిర్వహించడం జరుగుతుందని ,ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం నిర్వాహకులు మాదాడి వంశి రెడ్డి, భరత్ రెడ్డి, అరుణ్ రెడ్డి, టాస్క్ సీఈవో సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ద్యాప కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం గౌడ్ ,మాజీ జెడ్పిటిసి కోల్కొండ యాదగిరి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, నాయకులు దార సైదులు, ఇమ్మడి దశరథ, పొన్నగాని నారాయణ, కాళి ఆంజనేయులు,నాగరాజు, ఎల్లయ్య,కుమార్ తదితరులు పాల్గొన్నారు

# యువత క్రీడల్లో రాణించాలి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



*బీబీనగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని నెమరగొముల సమీపంలో గల మీది తండాలో పరిధిలోని శ్రీ కంచల మైసమ్మ దేవి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా క్రికెట్ క్రీడ పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ క్రషర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి.ఆలయ కమిటీ చైర్మన్ దిరావత్ వెంకటేష్ నాయక్, వైస్ చైర్మన్ రమావత్ కిషన్ నాయక్, నాయకులు కురుమిండ్ల కృష్ణారెడ్డి, ఆముదాల పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యాసంస్థలకు స్థానిక సెలవు

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

దురాజ్ పల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర నేపథ్యంలో జిల్లాలోని ప్ర భుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలకు సోమవారం లోకల్ హాలీడే గా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు

### జాతర విజయవంతానికి అధికారులు కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ రాంబాబు

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*



పెద్దగట్టు జాతరకి వచ్చే భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాల్టీ పరిధిలోని దురాజ్ పల్లిలో జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరావు తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రములో రెండవ అతి పెద్ద జాతర పెద్దగట్టు జాతర అని, ఎక్కువ మొత్తంలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అందరు సమన్వయం చేసుకుంటూ భక్తులకి దైవ దర్శనం అందేలా చూసి జాతర విజయవంతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు.భక్తులకి త్రాగునీరు నిరంతరం సరఫరా చేయాలని, భక్తులకి ఇబ్బంది పడకుండా దుమ్ము లేవకుండా ట్యాంకర్ లతో నీరు చల్లాలని,పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని సూచించారు.ఆదివారం రాత్రి 9:00 గంటల తర్వాత కేసారం నుండి దేవరపెట్టేను పెద్దగట్టు పైకి తీసుకొచ్చి గుడి చుట్టూ గంపల ప్రదర్శన చేయటంతో జాతర ప్రారంభం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా భక్తులు తప్పిపోతే కంట్రోల్ రూమ్ వద్ద కి వచ్చి తెలియజేస్తే మైక్ ద్వారా ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.జాతరలో చిన్న పిల్లలతో పని చేపించటం చట్టరీత్యా నేరం అని ఎవరైనా దుకాణాలలో చిన్న పిల్లలతో పని చేపిస్తే చర్యలు తీసుకోవటం జరుగుతుందని అలాంటి వారిని గుర్తించాలని కార్మిక శాఖ అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ వేణు మాధవ్,తహసీల్దార్ లు శ్యామ్ సుందర్ రెడ్డి,కృష్ణయ్య, ఆంజనేయులు, అమీన్ సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*రామన్నపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

200910 సంవత్సరానికి సంబంధించిన విజ్ఞాన వర్ధిని హై స్కూల్ లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులసమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక బిలీళి గార్డెన్ రామన్నపేటలో జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ గురువులతో కలుసుకొని వారి యొక్క అనుభూతిని అనుభవాలను వారి గురువులతో పంచుకొని సంతోషంగా జరుపుకున్నారు...ఈ కార్యక్రమం లో గురువులు గోటురి సురేష్ ,బేథోజు సత్తయ్య ,ముబోషీర్,స్వామి,రామ చెంద్రం, కృష్ణ మరియు విద్యార్థులు వైద్యం సాయి,ఎర్ర రాజు,శనకొండ మల్లికర్జున్,కైరంకొండ సాయి, అక్కినేపల్లి పూర్ణచెందర్,శ్రీధర్,రాజు,మహేష్, ప్రకాష్,బెల్లి మృత్యంజయ,అజయ్,ప్రవీణ్,బుర్రి సతీష్,బాండ సోనీ,రేవతి,బైరు గీత,హేమలత మిగితా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 317 జీవో ద్వారా టీచర్‌లకు అనేక బాధలు

**-అదే దోవలో వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**-ఈ ఇరుపార్టీలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను నించోపెట్టి గెలిపించుకునే దమ్ము లేదు**

**-ఈ సారి పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీకు అవకాశం ఇవ్వండి**

**-బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*





రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ యాదగిరిగుట్టలో ఆదివారం పాత్రికేయుల సమావేశాన్ని పట్టణంలోని సన్నిధి హోటల్లో ఏర్పాటు చేశారు. ఈ తరుణంలో రాష్ట్ర మాజీ, తాజా ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. సమావేశంలో బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్. మెదక్ సంబంధించిన పట్టభద్రుల మరియు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున వరంగల్ నల్లగొండ ఖమ్మం జిల్లాలకు సంబంధించిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల జరగబోతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేసిన పట్టభద్రుల మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రులను టీచర్లను సభాముఖంగా కోరారు.టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 317 తెచ్చి టీచర్లను ఎంతగానో వేధించారని ఎంతో మంది టీచర్లు చివరికి ఆత్మహత్య చేసుకున్నారు ఆనాటి ప్రభుత్వం మీద కత్తులు నూరి గత ప్రభుత్వాలను గద్దెనిచ్చేంత వరకు పోరాటం చేసిన టీచర్లకు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి న్యాయం జరగకపోవడంతో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలలో పోటీ చేసే దమ్ము లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటినప్పటికీ 317 జీవోలో జరిగిన అక్రమాలను సరి చేసి టీచర్ల సమస్యలను తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న టీచర్ల డీఏలను పెండింగ్ లేకుండా చెల్లిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోలేదు అన్నారు. రిటైర్డ్ అవుతున్న ఉద్యోగులకు వాళ్లకు రావాల్సిన బెనిఫిట్స్ ఇచ్చే స్థాయిలో లేదు ఈ ప్రభుత్వం అన్నారు రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ పొందాలంటే ఫైరోవిల్ చేసుకుని లంచాలు ఇస్తే తప్ప బెనిఫిట్స్ రావట్లేదు అన్నారు. కేవలం టీచర్లు విషయంలోనే కాకుండా సమస్యల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల దృష్టిలో ఒక సంవత్సరంలోనే ఛీ కొట్టించుకున్నారు అన్నారు గత ప్రభుత్వం ప్రభుత్వాన్ని ప్రజలు అర్థం చేసుకోవడానికి తొమ్మిది సంవత్సరాలు పడితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒకే సంవత్సరంలో ప్రజలు అర్థం చేసుకున్నారు అన్నారు ఇప్పటినుంచి ఎప్పుడూ ఎన్నికలు జరిగినా ఈ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు అన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టి దమ్ము లేదు అన్నారు కావున టీచర్లలో కేవలం ఇండిపెండెంట్ అభ్యర్థులు మాత్రమే పోటీ చేస్తున్నారని కేవలం భారతీయ జనతా పార్టీ నుండి మాత్రమే ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసి పోటీ చేస్తున్నామన్నారు. కావున పట్టబద్రులు భారతీయ జనతా పార్టీని తప్పకుండా గెలిపించుకుంటారని అన్నారు మూడింటికి మూడు సీట్లు భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే కాలం భవిష్యత్తు అంతా కూడా భారతీయ జనతా పార్టీ ఇదే అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఈటల రాజేందర్ . జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ .మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్. ఎమ్మెల్సీ ప్రబారి జగన్మోహన్ రెడ్డి . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ . వట్టిపల్లి శ్రీనివాస్ . పడాల శ్రీనివాస్ . స్టేట్ సెల్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ . జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ . జిల్లా కార్యదర్శి కదురి అచ్చయ్య . పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ . మండల అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి . వివిధ మండలాధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు